కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ శుక్రవారం 25 అక్టోబర్ 2024
సంపుటి: 14, సంచిక: 205, పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


## రోడ్డెక్కిన పోలీసుల భార్యలు

తమ భర్తలను కుటుంబాలకు దూరం చేస్తూ, వెట్టిచాకిరి చేయిస్తున్నారు

2



## కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరణ

ప్రధానితో కాశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా భేటీ
జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరణపై చర్చలు


2

## జగన్‌ను లోపలేసేందుకు...
# నిమిషం చాలు

## ఐదేళ్లు నన్ను బయటకు రాకుండా అడ్డుకున్నారు: బాబు

- భర్త సంపాదించిన ఆస్తి భార్యకు రాదా..!
- విలువలు లేని రాజకీయం చేసి హీరోయిజం అనుకోవడం తగదు
- వంకర చిల్లర రాజకీయాలు ఇకనైనా మానుకోవాలి
- విలువలు లేని మనుషులు సమాజానికి చేటు
- ఇన్ని లక్షల కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయి
- జగన్ లాంటి వ్యక్తులతో రాజకీయాలు చేస్తాననుకోలేదు
- జగన్ ఆస్తుల వ్యవహారంపై బాబు మండిపాటు

తల్లి చెల్లిని రోడ్డు కీడ్చిన జగన్, అవినీతి డబ్బును ప్రజలకు పంచాలి





**అమరావతి అక్టోబర్ 24 (నిఘా న్యూస్)** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మరోసారి ఏపీ సీఎం నారా చంద్రబాబునాయుడు తీవ్ర విమర్శలు గుప్పించారు. తండ్రి సంపాదించిన ఆస్తి ఆయన భార్యకు రాదా అని ప్రశ్నించారు. 2004లో జగన్ ఆదాయం ఎంత ఇవన్నీ ఎక్కడినుంచి వచ్చాయి ఈ లక్షల కోట్లు అని నిలదీశారు. ఇలాంటి వారితో రాజకీయం చేయలంటే సిగ్గుగా ఉందని విమర్శించారు. వంకర రాజకీయాలు, చిల్లర రాజకీయాలు ఇకన్కెనా మాను కోవాలని హితవు పలికారు. విలువలు లేని మనుషులు సమాజా నికి చేటని

..మిగతా 2లో



## యాదాద్రి వరకు మెట్రో రైలు

రాష్ట్ర ప్రభుత్వం సహకరించకున్నా సాధించి తీరుతాం
వరంగల్‌లో రైల్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్
రూ.650 కోట్ల వ్యయంతో ఏర్పాటు
కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి

**హైదరాబాద్ అక్టోబర్ 24(నిఘా న్యూస్)** దక్షిణ మధ్య రైల్వే పరిధిలో 90 శాతం రైల్వేల్కెన్ల విద్యుదీకరణ జరిగిందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. రైల్వే జీఎం అరుణ్‌కుమార్‌తో రాష్ట్ర ఎంపీల సమావేశం అనంతరం రైల్ నిలయంలో నిర్వహించిన విరీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రైల్వే స్టేషన్లను ఆధునికీకరిస్తున్నామన్నారు. వరంగల్‌లో రూ.650 కోట్లతో రైల్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. గతంలో ఎన్నడూ లేని విధంగా దక్షిణ మధ్య రైల్వే బ్జడెట్‌ను పెంచామన్నారు. దక్షిణ మధ్య రైల్వే పరిధిలో 5 వందే భారత్ రైళ్లు ఉన్నాయని కిషన్‌రెడ్డి గుర్తు చేశారు. మరిన్ని తీసుకొస్తామన్నారు. రూ.720 కోట్లతో సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ పనులు చేస్తున్నట్లు వివరించారు. వచ్చే ఏడాది డిసెంబర్ నాటికి ఈ పనులు పూర్తి చేస్తామన్నారు. యాదాద్రి వరకు ఎంఎంటీఎస్‌ను పొడిగించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. దీనికి రూ.650 కోట్లు అవసరమని చెప్పారు. ఘట్‌కేసర్ వరకు ప్రస్తుతం ఎంఎంటీఎస్ సర్వీసు ఉందని అక్కడి నుంచి యాదాద్రి వరకు విస్తరించాల్సి ఉందని పేర్కొన్నారు. రాష్ట్రప్రభుత్వం సహకరించకున్నా ఎంఎంటీఎస్ సర్వీసును పొడిగిస్తున్నట్లు వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో ఎంపీలు సురేష్‌రెడ్డి, కావ్య, డీకే అరుణ, రఘునందన్‌రావు పాల్గొన్నారు. పలు సమస్యలను వారు జీఎం దృష్టికి తీసుకెళ్లారు. ఈదుల నాగులపల్లి స్టేషన్‌ను అభివృద్ధి చేయాలని ఎంపీ రఘునందన్ రావు కోరారు. కొల్లూరు, ఈదుల నాగులపల్లి రైల్వే బ్రిడ్జిని అభివృద్ధి చేయాలన్నారు. జర్నలిస్టులు, దివ్యాంగులకు రైల్వే పాస్‌లను పునరుద్ధరించాలని కోరారు. మనోహరాబాద్–కొత్తపల్లి రైల్వే ల్కెన్ పూర్తి చేయాలన్నారు.

## అర్ధరాత్రికి తీరం దాటనున్న దానా తుఫాన్

ఉత్తరాంధ్రపై తుఫాన్ ప్రభావం.. తీరం వెంబడి బలమైన గాలులు



2

## ఉద్యోగుల సమస్యలపై మంత్రివర్గ ఉప సంఘం



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్ అక్టోబర్ 24(నిఘా న్యూస్)** ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేబినెట్ సబ్ కమిటీని నియమించారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షుడిగా, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ సభ్యులుగా కె.కేశవరావు ప్రత్యేక ఆహ్వానితుడిగా మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. పెండిరగ్ డీఏలపై శుక్రవారం సాయంత్రంలోగా నిర్ణయం ప్రకటించనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఉద్యోగ సంఘాల జేఏసీ ప్రతినిధులతో సీఎం రేవంత్ రెడ్డి సుదీర్ఘంగా చర్చలు జరిపారు. దీపావళి తర్వాత శాఖల వారీగా ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో కేబినెట్ సబ్ కమిటీ సమావేశమై చర్చిస్తుందని సీఎం తెలిపారు. జీవో 317పై మంత్రివర్గ ఉపసంఘం సమర్పించిన నివేదికపై కేబినెట్ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లు చెప్పారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం స్పష్టం చేశారు.

## కేసీఆర్ బాటలోనే కాంగ్రెస్

ఫిరాయింపులను ప్రోత్సహిస్తే పతనం తప్పదు
రాహుల్ ఆలోచనలకు భిన్నంగా ఫిరాయింపులు
పోచారం శ్రీనివాసరెడ్డికి సలహాదారు పదవా..!
ఏఐసీసీకి రాసిన లేఖలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆవేదన



**హైదరాబాద్, అక్టోబర్ 24(నిఘా న్యూస్)** కేసీఆర్ లాగే కాంగ్రెస్ పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించడం పట్ల ప్రజలు ఆశ్చర్యానికి గురవుతున్నారని అంటూ ఎఐసిసికి రాసిన లేఖలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పేర్కొన్నారు. రాహుల్ గాంధీ ఆలోచనలకు భిన్నంగా పార్టీ నడుస్తోందని తెలిపారు. పార్టీ ఫిరాయించిన వారికి ప్రత్యేక గుర్తింపు ఇవ్వబడుతుందనే అభిప్రాయాన్ని కల్గించే విధంగా పార్టీ వ్యవహారం ఉన్నట్లు పేర్కొన్నారు. ఫిరాయింపు

..మిగతా 2లో

## జైలుకెళ్లడానికైనా సిద్ధమే

మాజీ మంత్రి జోగు రామన్న ఆధ్వర్యంలో రైతు పోరు బాట
బహిరంగ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కేటీఆర్
రేవంత్ రెడ్డిని చిట్టినాయుడుగా సంబోధించిన కేటీఆర్



**ఆదిలాబాద్ అక్టోబర్ 24(నిఘా న్యూస్)** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలపై ఆదిలాబాద్‌లో అగ్గి మొదలైందని, రైతులు, ప్రజల కోసం పోరాడుతూ తాము జైలుకెళ్లటానికైనా సిద్ధమేనని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ స్పష్టం చేశారు. ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీల పేరు చెప్పి అధికారపగ్గాలు చేపట్టిన కాంగ్రెస్ పార్టీ మోసాలను వచ్చే నెల

..మిగతా 2లో




## దీపావళికి 2 వేల ప్రత్యేక రైళ్లు

కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడి

2

## ఆంధ్రాకు తరలిపోతున్న అటవీ సంపద



అధికారులను బురిడీ కొట్టిస్తున్న రూట్ క్లియరెన్స్ సిబ్బంది
జీడిపుల్ల పేరుతో మామిడి, మారుజాతి కలప తరలింపు

2

## ప్రతి ఇంట్లోనూ కలహాలుంటాయి



2

నా తల్లి చెల్లి ఫోటోలు పెట్టి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్న టీడీపీ ప్రభుత్వ తీరుపై మండిపడ్డ వైఎస్ జగన్



## కాంగ్రెస్‌కు ఏటీఎంలా మూసీ సుందరీకరణ

మూసీ బాధితులకు మద్దతుగా నేడు బీజేపీ ధర్నా
కేంద్రమంత్రి బండి సంజయ్ వెల్లడి

2



# దీపావళికి 2 వేల ప్రత్యేక రైళ్లు

న్యూఢిల్లీ, అక్టోబర్ 24 (నిఘా న్యూస్):దీపావళి, ఛట్‌పూజ పండుగల సందర్భంగా 2వేల ప్రత్యేక రైళ్లను నడిపించనున్నట్లు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడిరచారు. ఈ నిర్ణయంతో రెండులక్షల మంది ప్రయాణికులకు ఎంతో ఊరటనిస్తుందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన కేంద్ర కేబినెట్ గురువారం సమావేశమైంది. ఈ సందర్భంగా పలు ప్రాజెక్టులకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అనంతరం మంత్రివర్గ నిర్ణయాలను అశ్వినీ వైష్ణవ్ విరీడియాకు వివరించారు. కేబినెట్ రెండు ప్రధాన రైల్వే ప్రాజెక్టులకు ఆమోదముద్ర వేసింది. ఏపీ రాజధాని అమరావతి రైల్వేలైన్‌కు ఆమోదం తెలిపినట్లు కేంద్రమంత్రి తెలిపారు. కృష్ణా నదిపై కొత్తగా 3.2 కిలోవిరీటర్ల పొడవైన రైల్వే వంతెన నిర్మించనున్నట్లు చెప్పారు. అమరావతిని హైదరాబాద్, చెన్నై, కోల్‌కతా, నాగ్‌పూర్‌తో అనుసంధానించనున్నట్లు తెలిపారు. అలాగే. ఉత్తర బిహార్‌ను ఈశాన్య రాష్ట్రాలతో అనుసంధానించేందుకు నార్కటియాగంజ్ రక్సాల్, సీతామర్హి, దర్భంగా ? సీతామర్హి ముజఫర్‌పూర్ మార్గాన్ని విస్తరించనున్నట్లు తెలిపారు. రూ.4553కోట్ల వ్యయంతో 256 కిలోవిరీటర్ల మేర డబ్లింగ్ పనులు చేపట్టనున్నారు. ఈ నిర్ణయంతో ఉత్తరప్రదేశ్, ఉత్తర బిహార్‌లకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. అంతరిక్ష రంగంలో స్టార్టప్‌లను ప్రోత్సహించేందుకు రూ.1000కోట్లతో వెంచర్ క్యాపిటల్ ఫండ్ ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపిందని వివరించారు.

## కాంగ్రెస్‌కు ఏటీఎంలా మూసీ సుందరీకరణ

హైదరాబాద్, అక్టోబర్ 24 (నిఘా న్యూస్):మూసీ ప్రాజెక్టు ఓ పెద్ద స్కామ్ అని తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన ఆరోపణలు చేశారు. మూసీని కాంగ్రెస్ నేతలు ఏటీఎంలా మార్చుకున్నారని విమర్శించారు. గురువారం నాడు విరీడియాతో మాట్లాడిన బండి సంజయ్.. కాంగ్రెస్ సర్కార్‌పై తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో దోపిడీ జరిగితే.. ఇప్పుడు కాంగ్రెస్ హయాంలో మూసీ పేరుతో దోచుకోవాలని చూస్తున్నారంటూ అయ్యారు. ఉద్యోగులకు సరిగ్గా జీతాలు ఇవ్వలేకపోతున్నారు కానీ.. మూసీ కోసం రూ. 1.50 లక్షల కోట్లు ఎక్కడి నుంచి తీసుకువస్తారని నిలదీశారు. మూసీ కోసం అంత అప్పు చేయడం ఎందుకని రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్ర మంత్రి ప్రశ్నించారు. మూసీ నది సుందరీకరణ కోసం లక్షన్నర కోట్లు అప్పు చేస్తే ఆ భారం ఎవరిపై పడుతుందని కాంగ్రెస్ సర్కార్‌ను బండి సంజయ్ నిలదీశారు. ఇప్పటికే రాష్ట్ర పరిస్థితి దారుణంగా ఉందన్నారు. వడ్డీల రూపంలో రూ. 10 నెలల్లోనే రూ. 60 వేల కోట్లు కట్టారని ఆందోళన వ్యక్తం చేశారు. హావిరీలు అమలు చేయకుండా కాంగ్రెస్ చేతులెత్తేసిందని విమర్శించారు. మూసీ ప్రక్షాళనకు బీజేపీ వ్యతిరేకం కాదని చెబుతూనే.. కాంగ్రెస్ దోపిడీకి, పేదల ఇళ్ల కూల్చివేతలకు తాము వ్యతిరేకం అని బండి సంజయ్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ తీరుకు నిరసనగా శుక్రవారం నాడు ఇందిరాపార్క్ వద్ద మహాధర్నా నిర్వహిస్తామని ప్రకటించారు కేంద్ర మంత్రి. మూసీ పరివాహక ప్రాంతాల్లో ఇళ్లను కూల్చివేయడాన్ని నిరసిస్తూ బీజేపీ నాయకత్వంలో శుక్రవారం నాడు మహాధర్నా చేపట్టనున్నారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడి నాయకత్వంలో ఇందిరాపార్క్ వద్ద మహాధర్నా నిర్వహించనున్నారు. ఈ ధర్నాలో పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు పాల్గొననున్నట్లు సమాచారం. మూసీ సుందరీకరణ పేరుతో ప్రజల ఇళ్లను కూల్చొద్దని డిమాండ్ చేస్తోంది బీజేపీ. అదే సమయంలో మూసీ ప్రాజెక్టు పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం భారీ దోపిడీకి పాల్పడుతోందని ఆరోపిస్తున్నారు ఆ పార్టీ నేతలు.

## ఆంధ్రాకు తరలిపోతున్న అటవీ సంపద

అశ్వరావుపేట అక్టోబర్ 24 (నిఘా న్యూస్) దమ్మపేట మండలం మారుజాతి కలప అక్రమ రవాణాకు స్వర్గధామంలా మారింది.ఆంధ్రా దళారుల చెర నుండి తెలంగాణా అడవులు, భూములు ఇంకా విడిపించు కోనట్టుగానే ఇక్కడ వాతావరణం కనిపిస్తుంది.ఇక్కడ పెరిగిన వివిధ జాతుల కలపను పగలు తొలగించటం, రాత్రి తరలించడం ఇదే తంతు మండల అంతట యధేచ్ఛగా నడుస్తుంది. ఈ అక్రమ కలప రవణాకు స్వయాన అటవీ శాఖ అధికారులే దారి చూపిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రతిరోజు జీడిపుల్ల తరలింపుకు అనుమతులు పేరుతో మామిడి, మారుజాతీ కలప యదేచ్ఛగా తరలి పోతుంది. అడ్డుకోవాల్సిన చెక్ పోస్ట్ లు రూట్ క్లియరెన్స్ చేస్తుంటే ఉన్నతాధికారులు చోద్యం చూస్తున్నారు.నాగుపల్లి వైపు నుండి వచ్చే వాహనాలు గణేష్ పాడు మీదుగా, అంకంపాలెం వైపు నుండి వచ్చే వాహనాలు మల్కారం మీదుగా,మరికొన్ని వాహనాలు మందలపల్లి మీదుగా ఆంధ్రాకు తరలి పోతున్నాయి.విచిత్రంగా ఎప్పుడు, ఏ అధికారి ఎక్కడ డ్యూటీలో ఉన్నారు, లోడ్ తో వెళ్తున్న వాహనం ప్రస్తుతం ఎక్కడ ఉంది, ఎటువైపుగా వెళ్తే ప్రస్తుతం ఇబ్బంది ఉండదు ఇలా అన్ని సపర్యలూ కలప స్మగ్లర్లకు చేస్తున్నారు కొందరు కిందిస్థాయి సిబ్బంది,,మొత్తం ఎన్ని వాహనాలు ఈరోజు బోర్డర్ దాటనున్నాయి అనే వివరాలు అన్ని సదరు ఫారెస్ట్ డిపార్ట్మెంట్ ముసుగులో తనిఖీలు చేపట్టే అధికారులకు ముందుగానే తెలుస్తుంది.వారే ఉన్నత అధికారుల నిఘా నుండి చాలా చాకచక్యంగా తరలించాల్సిన సమయం చెప్తూ ఎప్పటికప్పుడు రూట్ క్లియర్ చేస్తు కలపను బోర్డర్ దాటించే పనిని తమ భుజస్కందాలపై మోస్తూ తమ జేబులు నింపు కుంటున్నారు. కిందిస్థాయి ఉద్యోగుల చేతివాటం కారణంగా అవినీతి మచ్చ మొత్తం అటవీశాఖ మోయాల్సివస్తుంది..తాజాగ అటవీశాఖ అధికారులు పనితీరుకు ఒక మచ్చుతునకగా బుధవారం రాత్రి మండల కేంద్రానికి సమీపంలోని యర్రన్నపేట బ్రిడ్జి వద్ద అక్రమ మార్గంలో చింతకర్ర లోడ్ ను తరలిస్తున్న ట్రాక్టర్ ప్రమాదానికి గురైంది.ట్రాక్టర్ ఇంజన్ రెండు ముక్కలు అయ్యింది,ఎవరికి ఎలాంటి ప్రాణాపాయం కానీ గాయలుకాని కాలేదు. ఇక్కడ వరకు అంతా బాగానే ఉంది.అయితే ట్రాక్టర్ కు లోడ్ చేసిన చింతకర్రను ఎవరు,ఎక్కడికి అర్ధరాత్రి సమయంలో తరలిస్తున్నరు,పర్మిషన్ ఎవరు ఇచ్చారు అనేది ,అక్కడ పడి ఉన్న చింత కర్రకు పర్మిషన్ ఉందా..!పోనీలే అది రైతు భూమిలోదే అనుకుని వదిలేద్దాం అనుకుంటే రాత్రి తరాలించాల్సిన అవసరం ఏముంది.ఎందుకు లోడ్ మాదే అని ట్రాక్టర్ ఓనర్ చెప్పలేకపోతున్నాడు, రోడ్డు పక్కన కలప పడేసి ఉన్నా అటవీ శాఖ అధికారులు పట్టించుకోక పోవటానికి కారణం ఏమిటి, ఇలా వంద ప్రశ్నలు తలెత్తుతున్నాయి.పోనీలే వదిలేద్దాం చింత కర్ర అనుకుంటే పొరపాటే అవుతుంది.

# కాశ్మీర్‌కు రాష్ట్ర హెూదా పునరుద్ధరణ

### ప్రధానితో కాశ్మీర్ సిఎం ఒమర్ అబ్దుల్లా భేటీ
### జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్ర హెూదా పునరుద్ధరణపై చర్చలు

న్యూఢిల్లీ అక్టోబర్ 24(నిఘా న్యూస్) జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారి ఢిల్లీలో పర్యటిస్తోన్న నేషనల్ కాన్ఫరెన్స్ నేత ఒమర్ అబ్దుల్లా గురువారం ప్రధాని మోదీతో భేటీ అయ్యారు.ప్రధాని మోడీ, హెూంమంత్రి అమిత్ షాలతో భేటీలో జమ్మూ కశ్మీర్‌కు రాష్ట్ర హెూదాను పునరుద్ధరించాలని కోరారు. ఇదే విషయమై కేంద్రాన్ని కోరుతూ ఇటీవల ఒమర్ మంత్రివర్గం తీర్మానం చేసిన సంగతి తెలిసిందే. దానికి లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఆమోదం కూడా తెలిపారు. తాజాగా భేటీలో ఆ తీర్మానాన్ని ప్రధానికి అందించనున్నట్లు తెలుస్తోంది. ప్రధానిని కలుసుకోవడానికి ముందు కేంద్ర హెూంమంత్రి



అమిత్ షాతో ఒమర్ భేటీ అయిన సంగతి తెలిసిందే. జమ్మూకశ్మీర్‌కు తిరిగి రాష్ట్ర హెూదా కల్పించాలనే అంశంపై వీరిద్దరూ చర్చించినట్లు సమాచారం. ఈమేరకు జాతీయవిరీడియా కథనాలు వెల్లడిరచాయి. ఈ భేటీలో కొత్తగా ఎన్నికైన ప్రభుత్వానికి కేంద్రం మద్దతు తెలపడంతో పాటు, రాష్ట్ర హెూదా పునరుద్ధరణపై కేంద్ర మంత్రి హావిరీ ఇచ్చినట్లు సమాచారం. జమ్మూకశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతంగా మారిన తర్వాత తొలిసారి ఇటీవల ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో ఎన్‌సీ- కాంగ్రెస్ కూటమి విజయం సాధించగా ఒమర్ అబ్దుల్లా సీఎంగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హెూదాను పునరుద్ధరించాలని రాష్ట్ర కేబినెట్ తీర్మానాన్ని ప్రవేశపెట్టింది. ఈ తీర్మానాన్ని లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా సైతం ఆమోదించారు. జమ్మూకశ్మీర్‌కు తిరిగి రాష్ట్ర హెూదా పునరుద్ధరణ అంశంపై వీరిద్దరూ చర్చించినట్లు సమాచారం. ఈ పునరుద్ధరణ ప్రక్రియను ప్రారంభించే యోచనలో కేంద్రం ఉందని, ఈ మేరకు హావిరీ లభించిందని కథనాలు వెలువడ్డాయి. జమ్మూకశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతంగా మారిన తర్వాత తొలిసారి ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఎన్‌సీ-కాంగ్రెస్ కూటమి విజయం సాధించింది. 90 స్థానాల శాసనసభలో ఎన్‌సీ 42 సీట్లలో, కాంగ్రెస్ 6 స్థానాల్లో నెగ్గింది.

# ప్రతి ఇంట్లోనూ కలహాలుంటాయి

విజయనగరం అక్టోబర్ 24 (నిఘా న్యూస్) వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి గురువారం విజయనగరం జిల్లా గుర్లలో పర్యటించారు. డయేరియా బాధితులను పరామర్శించారు. గతంలో వైసీపీ హయాంలో గ్రామ స్వరాజ్యం తీసుకువచ్చి గ్రామాలను సస్యశ్యామలంగా తీర్చదిద్దామని.ఈ రోజున పరిస్థితులు ఎలా ఉన్నాయో ప్రజలు ఒకసారి గమనించాలని జగన్ అన్నారు. ఆ రోజుల్లో ఏ గ్రామానికి వెళ్లినా సచివాలయాలు కనిపించేవని, వివిధ శాఖలకు సంబంధించి పనులు చేయించా మన్నారు. ప్రతి గ్రామంలోనూ గ్రామ స్వరాజ్యం కనిపించేదన్నారు. గుర్ల గ్రామంలో డయేరితో 14 మంది చనిపోయారన్న వాస్తవాన్ని కూడా ఈ ప్రభుత్వం అంగీకరించలేని పరిస్థితిలో ఉందని, కూటమి ప్రభుత్వంలో పరిస్థితులు అధ్వానంగా ఉన్నాయని జగన్ విమర్శించారు. అనంతరం ఆయన విరీడియాతో మాట్లాడుతుండగా ప్రజల్లో గందరగోళం చెలరేగింది. దీంతో జగన్ ఎంత సర్ది చెప్పినా వారు వినకపోవడంతో ప్రజలపై అసహనం వ్యక్తం చేశారు. ప్రెస్‌విరీట్‌లో విరీడియాతో మాట్లాడాలా.. వద్దా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు, పోలీసులపై మండిపడ్డారు. తనకు తానే ప్రతిపక్ష హెూదా ఇచ్చుకున్న జగన్ లేని ప్రతిపక్ష నేత హెూదాను ఉన్నట్టు పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే స్థానిక వైసీపీ నేతలు సర్ది చెప్పడంతో జగన్ మళ్లీ విరీడియాతో మాట్లాడారు. తన తల్లి, చెల్లి ఫోటోలు పెట్టి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని, ప్రతి ఇంట్లో కుటుంబ కలహాలు ఉ



ంటాయని జగన్ అన్నారు. గ్రామ స్వరాజ్యం ఎంత పతనమైందో గుర్లను చూస్తే అర్థమవుతుందని, మృతుల సంఖ్యను కూడా దాచిపెడుతున్నారని ఆరోపించారు. గుర్ల మండలంలో డయేరియాతో మొత్తం 14 మంది మృతి చెందారన్నారు. ఒక్కొక్క కుటుంబానికి వైసీపీ తరఫున రెండు లక్షల చొప్పున ఆర్థిక సాయం అందిస్తామన్నారు. వైసీపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన మెడికల్ కళాశాలలను ప్రైవేటు వ్యక్తులకు అమ్ముకోవటానికి ప్రభుత్వ పెద్దలు ప్రయత్నం చేస్తున్నారని జగన్ ఆరోపించారు.

# కేసీఆర్ బాటలోనే కాంగ్రెస్

మొదటి పేజీ తరువాయి...

ఎమ్మెల్యేలతో పోచారం ఇంట్లో సమావేశం నిర్వహించడాన్ని ఎమ్మెల్సీ తీవ్రంగా తప్పుబట్టారు. ముఖ్య అనుచరుడి హత్యతో తీవ్ర మనోవేదనకు గురైన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీపై కూడా అసహనాన్ని వ్యక్తం చేస్తూ పలు వ్యాఖ్యలు చేశారు. తాజాగా పార్టీలో కొనసాగుతున్న పరిణామాలను జీర్ణించుకోలేక తీవ్ర మానసిక వ్యధతో ఏఐసీసీ చీఫ్‌కు జీవన్ రెడ్డి లేఖ రాశారు. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ గురించి లేఖలో సంచలన వ్యాఖ్యలు చేశారు. నేను నమ్ముకున్న కాంగ్రెస్ పార్టీ నన్ను అగౌరవంగా, అవమానంగా చూస్తోంది. నా భవిష్యత్తు కార్యాచరణ పార్టీనే మార్గదర్శకం చేయాలి. కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలతో పాటు సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి , పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌లకు ఎమ్మెల్సీ లేఖ రాశారు. కాంగ్రెస్‌లో తనకు జరుగుతున్న అన్యాయం, పరిణామాలను వివరిస్తూ ఎమ్మెల్సీ లేఖ రాశారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యే సంజయ్ అనుచరుడిగా భావించే సంతోష్ కాంగ్రెస్ పార్టీ నాయకుడిని హత్య చేశాడని వెల్లడిరచారు. పదేండ్లు అనేక దౌర్జన్యాలను ఎదుర్కొన్నామని. కాంగ్రెస్ ముసుగు కప్పుకొని మళ్ళీ దౌర్జన్యాలు చేస్తామంటే ఎలా భరించాలని అడిగారు. పార్టీని కన్నతల్లి అనుకున్నానని పార్టీ తనకు అనేక అవకాశాలు ఇచ్చిందని చెప్పుకొచ్చారు. కేసీఆర్‌పై పోటీ చేయమంటే చేశానన్నారు. నన్ను ప్రతిపక్షాలు ఏకాకిని చేసి హేళన చేసినా తట్టుకొని నిలబడ్డాను. పార్టీ అధిష్టానం నా గౌరవాన్ని కాపాడతానని నోటిమాటగా చెప్పింది పార్టీ ఫిరాయింపులకు ముఠా నాయకుడు ఉన్నాడు. పార్టీ ఫిరాయింపులకు ముఠా నాయకుడు పోచారం శ్రీనివాస్ రెడ్డి. పది మంది ఎమ్మెల్యేలు లేకపోతే ప్రభుత్వం కొనసాగాదా రాహుల్ ఏం చెప్తున్నాడు. మనం ఏం చేస్తున్నాం. మా పార్టీ నాయకుడు గంగారెడ్డిని చంపిన వ్యక్తి బీఆర్ఎస్ తరఫున ఎన్నికల్లో డబ్బులు పంచారు. గంగారెడ్డిని చంపిన సంతోష్‌పై అనేక క్రిమినల్ కేసులు ఉన్నాయి. గంగారెడ్డిని మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నేను ప్రపోజ్ చేశారు. ఎవరి అండదండలు చూసుకొని సంతోష్ మా నాయకుడిని చంపాడు అంటూ ఆయన ప్రశ్నలు కురిపించారు. అలాగే జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌పై కూడా జీవన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. 'కాంగ్రెస్ పార్టీ పుట్టిందే మా ఇంట్లో అంటున్నాడు. వీరి ఇంట్లో కాంగ్రెస్ పార్టీ పుడితే పరాయి ఇంటికి ఎందుకు వెళ్ళాడు. సంజయ్ ఎప్పుడైనా కాంగ్రెస్ పార్టీకి ఓటేశాడా. నేను రాజీవ్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరాను. సంజయ్ చొక్కారావు మనవడిని అని చెప్పుకుంటున్నారు. ఇందిరా గాంధీ కష్టకాలంలో ఉన్నప్పుడు చొక్కారావు జనతా పార్టీలో చేరాడు. సంజయ్ టీఆర్ఎస్‌లో ఎన్నడూ లేడు. అక్కడి ఉద్యమ నాయకుల మధ్య సమన్వయ లోపం వల్ల సంజయ్ తెరపైకి వచ్చాడు. అభివృద్ధి జరగాలంటే అధికార



పార్టీలో చేరతామంటే ప్రజాస్వామ్యం ఉంటుందా. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించిన కేసీఆర్ పరిస్థితి ఏమయిందని అంటూ వ్యాఖ్యలు చేశారు. అలాగే పోచారం శ్రీనివాస్‌రెడ్డి పైనా ఎమ్మెల్సీ విరుచుకుపడ్డారు. భట్టికి ప్రతిపక్ష నేత హెూదా పోవడానికి కారణం పోచారమన్నారు. పోచారం లాంటి వాడిని పార్టీలో చేర్చుకోవడం ఏంటి పోచారం సలహాదారుడు ఏంటి. పార్టీ ఫిరాయింపుల క్రమబద్ధీకరణ విషయంలో పోచారం సలహాలు ఇవ్వగలడు అంటూ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. నేను నిద్రలేని రాత్రులు గడుపుతున్నాను. పార్టీని వదిలి వెళ్ళాలనే ఆలోచన చేయలేకపోతున్న. అవమానాలు భరించుకుంటూ ఉండాలా, రేవంత్ మా నాయకుడు. ఆయన్ని తప్పకుండా కలుస్తాను. కాంగ్రెస్ కార్యకర్తల ఆవేదన మా వ్యక్తిగతం అని పీసీసీ చీఫ్ భావిస్తే నేనేం చేయగలను. పార్టీ పట్ల గౌరవం లేకనే నేను ఇక్కడి దాకా వచ్చానా, ఇప్పటికీ నాకు పార్టీపై గౌరవం ఉంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. రేవంత్ నాయకత్వంలో ప్రభుత్వం సమర్థవంతంగా పని చేస్తోంది. నేను రాజకీయం చేయడం లేదు. సంజయ్ భుజాలు తడుముకుంటున్నాడు. మా పార్టీ నాయకుడిని చంపిన నిందితుడు సంజయ్ అనుచరుడు కాదని చెప్పగలరా సంజయ్ ఏ పార్టీలో ఉన్నాడో ఆయనకి క్లారిటీ లేదా, దానం నాగేందర్‌కు ఎంపీ టికెట్ ఇవ్వడాన్ని సమర్థించడం లేదు. నేను ఎప్పుడూ పార్టీ ఫిరాయించలేదు. నాకు నేనుగా మంత్రి పదవికి రాజీనామా చేశారు. పదేండ్లలో నేను పార్టీని నిలబెట్టాను. రాహుల్ ప్రధాని కావాల్సిందే. నామినేటెడ్ పదవులు మాకు ఇవ్వాలి. పార్టీలో మాదే ఆధిపత్యం ఉండాలి అంటే ఎలా. పార్టీ ఫిరాయించి ముసుగేసుకొని దౌర్జన్యం చేయడం బ్లాక్ మెయిల్ కాదా. నా మానసిక పరిస్థితి అర్థం చేసుకోండి. పార్టీ ఫిరాయింపులు జరిగాయో లేదో క్లారిటీ లేకుండా పోతుంది. నేను పార్టీకి అంతర్గతంగా లేఖ రాశాను. ఆవేదన భరించలేక బయటకి చెప్పుకుంటున్నానని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి లేఖలో పేర్కొన్నారు.

# జైలుకెళ్లడానికైనా సిద్ధమే

మొదటి పేజీ తరువాయి...

మహారాష్ట్రలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రకటించిన రూ.2లక్షల రుణమాఫీ, రైతు భరోసా సహా ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయటం లేదని ఆరోపించారు. మాజీ మంత్రి జోగు రామన్న నేతృత్వంలో ఆదిలాబాద్‌లోని రాంలీల మైదానంలో బీఆర్ఎస్ ఏర్పాటుచేసిన నిరసన బహిరంగ సభలో బీఆర్ఎస్ పార్టీ కార్య నిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మోసపూరిత హామీలేనా?: తనపై ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ పోలీసులు కేసు నమోదు చేయటాన్ని ప్రస్తావించిన కేటీఆర్.. రైతుల పక్షాన జైలుకెళ్లడానికైనా సిద్ధమేనని ప్రకటించారు. చంద్రబాబునాయుడు, వైఎస్‌రాజశేఖర్‌రెడ్డిలతో తలపడిన తమకు ఈ చిట్టినాయుడైన రేవంత్‌రెడ్డిని ఎదుర్కోవటం ఓ లెక్కా అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం చేసే అన్నీ మోసపూరిత వాగ్దానాలపై ఆదిలాబాద్‌లో ప్రారంభమైన ఉద్యమ సెగను రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తామని స్పష్టం చేశారు.కాంగ్రెస్, బీజేపీ వేరు కాదనీ, దొందూ దొందేననీ విమర్శించిన కేటీఆర్.. అదానీ దృష్టిపడిన ఆదిలాబాద్, బెల్లంపల్లిలోని సిమెంటు పరిశ్రమలతో పాటు సింగరేణిని కాపాడుకోవటానికి సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. గుజరాత్‌లో ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పత్తి పంటకు క్వింటాల్‌కు రూ. 8800 ఇవ్వటానికి సిద్ధపడినట్లే తెలంగాణలో కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు.

కేటీఆర్‌కు ఘనస్వాగతం: పత్తి పంటకు మద్ధతు ధర విషయంపై బీజేపీ



ఎంపీ, ఎమ్మెల్యేలను వదిలిపెట్టే ప్రసక్తేలేదని వ్యాఖ్యానించారు. దిల్లీలో దోస్తీ, గల్లీలో కుస్తీ అన్నట్లు వ్యవహరించే కాంగ్రెస్, బీజేపీలకు వ్యతిరేకంగా పనిచేసేది కేవలం బీఆర్ఎస్ మాత్రమేనని తెలిపారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా భారత రాష్ట్ర సమితే కాదు భారత రైతు సమితిగా పనిచేస్తుందని కేటీఆర్ భరోసానిచ్చారు. శాసనసభ, పార్లమెంటు ఎన్నికల తర్వాత తొలిసారిగా ఆదిలాబాద్ వచ్చిన కేటీఆర్‌కు ఆదిలాబాద్ ప్రజలనుంచి ఘనస్వాగతం లభించింది. సభ విజయవంతం కావటంతో గులాబీ శ్రేణుల్లో ఆనందం వెల్లివిరిసింది.

## అర్ధరాత్రికి తీరం దాటనున్న దానా తుఫాన్

### ఉత్తరాంధ్రపై తుఫాన్ ప్రభావం
### తీరం వెంబడి బలమైన గాలులు

విశాఖపట్నం, అక్టోబర్ 24 (నిఘా న్యూస్):బంగాళాఖాతంలో ఏర్పడిన దానా తుఫాన్.. ఎలాంటి బీభత్సం సృష్టిస్తుందని ప్రజలు భయాందోళనలు చెందుతున్నారు. దానా తుఫాన్ తీవ్ర తుఫాన్‌గా మారిందని వాతావరణశ్ఖాఖ అధికారులు అన్నారు. అర్ధరాత్రి నుంచి శుక్రవారం ఉదయం మధ్య.. ఒడిశా, పశ్చిమ బెంగాల్ తీరం వద్ద దాటుతుందని తెలిపారు. ఈ సమయంలో ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యంగా ఉత్తరాంధ్రపై తుఫాన్ ప్రభావం ఉంటుందని తెలిపారు. ఉత్తరాంధ్ర తీరం వెంబడి బలమైన గాలులు వీస్తాయని వెల్లడిరచారు. కళింగపట్నం,భీమునిపట్నం, విశాఖపట్నం , గంగవరం పోర్టుల్లో మూడో ప్రమాద హెచ్చరికలు జారీ చేశామని అన్నారు. తుఫాన్ తీరం దాటిన తర్వాత ఉత్తరాంధ్రలో ఉరుములతో కూడిన వర్షాలు పడతాయని తెలిపారు. అక్కడక్కడ భారీ వర్షాలు పడే అవకాశం ఉందని అన్నారు. ఈ సమయంలో మత్స్యకారులు ఎవరు వేటకు వెళ్లొద్దని అధికారులు హెచ్చరించారు. గురువారం ఒడిశాలో తుఫాన్ తీరం దాటనుంది. తుఫాన్ ప్రభావం జిల్లాపై ఎక్కువగా చూపనుందని.. ఇప్పటికే వాతావరణ శాఖ అంచనా వేసింది. గురువారం బలమైన ఈదురుగాలులు.. గంటకు 80 నుంచి 100 కిలోవిరీటర్ల వేగంతో వీస్తాయని వెల్లడిరచింది. దీంతో జిల్లా అధికారులను కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అప్రమత్తం చేశారు. కలెక్టరేట్‌లో ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ (08942%-%240557) ఏర్పాటు చేశారు. ప్రతి మండల కేంద్రంలోనూ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయించారు. తుఫాన్ తీరం దాటాక.. భారీవర్షాలు రెండు రోజుల పాటు కురుస్తాయని.. పైగా ఇచ్ఛాపురం నియోజకవర్గంలో సోంపేట, ఇచ్ఛాపురం, కవిటి, కంచిలి మండలాలపై ఎక్కువగా ప్రభావం ఉంటుందని నివేదికలో వెల్లడైంది. దీంతో ఆయా మండలాల్లో అధికారులను కలెక్టర్ అప్రమత్తం చేశారు. ప్రజలందరూ ముందస్తు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. అవసరమైతే కంట్రోల్‌రూమ్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ప్రతి రెండు గంటలకు ఇచ్ఛాపురం నియోజకవర్గం గురించి ప్రత్యేక బులిటెన్ విడుదల చేయనున్నారు. తీరప్రాంత మండలాల్లో తుపాను ప్రభావాన్ని.. నష్టాన్ని గుర్తించేందుకు.. ఇరవై డ్రోన్లను సిద్ధం చేశారు. సమాచారాన్ని ఎప్పటికప్పుడు గూగుల్ షీట్స్‌లో నమోదు చేసేలా చర్యలు తీసుకున్నారు. అలాగే నాగావళి, వంశధార, బహుదా నదులు.. సాగునీటి చెరువులు... సముద్ర తీరప్రాంతాల వద్ద ప్రజలు వెళ్లకుండా హెచ్చరికలు జారీ చేశారు. తుఫాన్ రక్షణ చర్యలపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కలెక్టర్, ఎస్పీలతో మాట్లాడారు. ప్రజలకు ఏవిధమైన నష్టం కలగకుండా.. సకాలంలో సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రణస్థలం మండలం కొవ్వాడ నుంచి ఇచ్ఛాపురం మండలం డొంకూరు సముద్రతీరం వరకు బుధవారం సాయంత్రం నుంచీ ఈదురుగాలులు వీస్తున్నాయి. అలలు ఎగసి పడుతున్నాయి. తుఫాన్ నేపథ్యంలో ప్రధానంగా ఉద్దానం ప్రజలు భయాందోళన చెందుతున్నారు. తితలీ తుఫాన్ సృష్టించిన బీభత్సాన్ని ఇప్పటికీ మరచిపోలేకపోతున్నారు. తాజాగా దానా తుఫాన్ ప్రభావంతో వాతావరణంలో మార్పులు చోటుచేసుకోవడంతో రైతుల్లో ఆందోళన చెందుతున్నారు. జిల్లాలో హిరమండలం, జలుమూరు తదితర మండలాల్లో వరి పంట కోత దశకు చేరుకుంది. ఈ సమయంలో తుఫాన్ వస్తే.. తమకు పంట నష్టం తప్పదని రైతులు వాపోతున్నారు. ఎకరాకు రూ.25వేలకు పైగా ఖర్చు చేశామని.. పంట చేతికి అందివచ్చే సమయంలో తుఫాన్ ముప్పు వెంటాడుతోందని ఆవేదన చెందుతున్నారు.

## రోడ్డెక్కిన పోలీసుల భార్యలు

సిరిసిల్ల అక్టోబర్24 (నిఘా న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో 17 బెటాలియన్ పోలీసుల భార్యలు రోడ్డుపై ధర్నాకు దిగారు. తమ భర్తలకు అధికారులు తీరికలేకుండా డ్యూటీలు వేస్తూ తమకు, తమ కుటుంబాలకు వారిని దూరం చేస్తున్నారని అవేదన వ్యక్తం చేశారు. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో ఉన్న విధంగా ఇక్కడ కూడా పోలీస్ విధానాన్ని అమలు పరచాలని డిమాండ్ చేశారు. ఒకే పోలీసు విధానం ఉండాలని అన్నారు. అలాగే, తమ భర్తలతో లోపల కూలీ పనులు, చెత్త ఏరే పనులు, మట్టి పనులు చెయిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పోలీసు డ్యూటీకి, తమ భర్తలు చేస్తున్న పనికి సంబంధం లేదని అన్నారు. రోడ్డెక్కిన పోలీసుల భార్యలను అదుపులోకి తీసుకున్నారు. పోలీస్ భార్యలను అరెస్ట్ చేసి 17వ బెటాలియన్ కు తరలించారు.

## జగన్‌ను లోపలేసేందుకు నిమిషం చాలు

మొదటి పేజీ తరువాయి...

విమర్శలు చేశారు. ప్రభుత్వంలో ఉండగా ఎప్పుడైనా ఇచ్చారా ప్రజలను ఆదుకున్నారా అని అడిగారు. ఇప్పుడేమో రూ. 10లక్షలు ఇచ్చే శక్తి ఇప్పుడు వచ్చిందా అని ప్రశ్నించారు. జగన్ దగ్గర ఉన్న డబ్బు ప్రజలకు ఇవ్వాలని,అలా అయినా అవినీతి డబ్బు ప్రజలకు చేరుతుందని అన్నారు. ఐదేళ్లు ఇంట్లో నుంచి తనను బయటకు రానివ్వలేదని మండిపడ్డారు. ఇప్పుడు తిడుతున్నారుగా వారిని ఆపాలంటే ఎంత సేపు ఒక్కనిముష మని వార్నింగ్ ఇచ్చారు. విలువలు లేని రాజకీయం చేసి అందు లో హీరోయిజం చేయాలనుకుంటే ఇక కలేనని విమర్శిం చారు.. ఆస్తిలో వాటా ఇవ్వనంటూ తల్లి, చెల్లిని జగన్ రోడ్డుపైకి లాగారు. మమ్మల్ని నిందిస్తూ జగన్ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు. జగన్ లాంటి వ్యక్తులతో రాజకీయాలు చేస్తానను కోలేదు. ఆస్తిలో వాటా ఇవ్వాలంటే జగన్‌ను విమర్శించకూ డదని షరతు పెట్టారు. ఇలాంటి వారితో రాజకీయం చేయా లంటే సిగ్గనిపిస్తోంది. వైకాపాలో ఉన్నామని చెప్పుకొనేందుకు ఆ పార్టీ నేతలు సిగ్గుపడుతున్నారు. జగన్ ప్రభుత్వం దాచిపెట్టిన చీకటి జీవోలపై విచారణ జరిపిస్తాం. చీకటి జీవోల్లోని అక్రమాలు నిగ్గుతేల్చి గత తప్పిదాలు సరిదిద్దుతాం అని సీఎం తెలిపారు.

## విద్యార్థుల చదువుకి బాసటగా నిలిచిన ఎమ్మెల్యే




**మల్లాపూర్, అక్టోబర్ 24 (నిఘా న్యూస్):** మల్లాపూర్ డివిజన్ అశోక్ నగర్ కి కావ్య పట్నం మహేందర్ రెడ్డి మెడికల్ కాలేజీ ఎంబీబీఎస్ చదువుతుంది.అలాగే భవాని నగర్ కి చెందిన అఖిల, ఆలేటి విశ్వ రేతన్ రెడ్డి ప్రభుత్వ మెడికల్ కాలేజీ యాదద్రి భువనగిరి, వరంగల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించడం జరిగింది.ఫీజు కట్టలేక ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న ఉప్పల్ శాసనసభ్యుడు బండారు లక్ష్మారెడ్డి తన స్వంత నిధులతో బిఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎంబీబీఎస్ కి అయ్యే ఫీజు ఇద్దరికీ 60 వేల చెక్కులను అలాగే ఒక్కరికీ 29 వేల ఇంటికి వెళ్లి అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ఎవరైనా ఎంబీబీఎస్ సీటు సాధిస్తే ఫీజు మొత్తం తానే చెల్లిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కటార్ల భాస్కర్ బొదాసు నరేష్, లక్ష్మి నారాయణ, శ్రీశైలం యాదవ్, దయాకర్ రెడ్డి, వాసు ధర్మారెడ్డి, ఉస్మాన్ మరియు కాలనీ వాసులు, బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



రామంతపూర్ శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం నూతన కమిటీ ప్రతినిధులు ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జీ పరమేశ్వర్ రెడ్డిని కలిశారు. ఈ కార్యక్రమంలో వల్లపు శ్రీకాంత్ యాదవ్, చెర్మన్ రాజి రెడ్డి, సభ్యులు బొడ్డు బాలయ్య యాదవ్, లింగం, సతీష్ గౌడ్, ముత్యాల జంగయ్య, మెంగా శోభ, అశోక్,బొడ్డు నరేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.
*-ఉప్పల్, అక్టోబర్ 24 (నిఘా న్యూస్):*

## జీరో బిల్లులు అర్హులందరికీ చేరాలి

### ఏఈని కలిసి విజ్ఞప్తి చేసిన మాజీ కౌన్సిలర్ కేశవరం



**మల్లాపూర్ అక్టోబర్ 24 (నిఘా న్యూస్):** మల్లాపూర్ విద్యుత్ శాఖ ఏఈ గా నాగరాజు నియమితులైన నాగరాజును మల్లాపూర్ మాజీ కౌన్సిలర్ కేశవరం ఆంజనేయులు, అన్నపూర్ణ కాలనీ అధ్యక్షులు పాండాల నరసింహ గౌడ్ కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కేశవరం ఆంజనేయులు ప్రభుత్వం అమలు చేస్తున్న కరెంటు జీరో బిల్లులు అర్హులైన వారందరికీ రావడంలేదని, అందరికీ జీరో బిల్లులు వచ్చేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఏఈ ని కోరారు. జీరో బిల్లు మంజూరైనట్లు వినియోగదారులకు మెసేజ్ లు వస్తున్న వారికి యధావిధిగా కరెంటు బిల్లులు వస్తున్నాయని జీరో బిల్లులు వచ్చేలా శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే అన్నపూర్ణ కాలనీలో విద్యుత్ వైర్లు చెట్లకు తగులు తున్నాయని ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఫిర్యాదు చేశారు. ఏఈ నాగరాజు వెంటనే అన్నపూర్ణ కాలనీ సందర్శించి చెట్ల కొమ్మలు తొలగింపుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## బాధితులకు భద్రత భరోసా కల్పించాలి

### జోగులాంబ జోన్-7 డిఐజి ఎల్.ఎస్.చౌహాన్




**నారాయణపేట, అక్టోబర్ 24 (నిఘా న్యూస్):** ప్రజలతో మమేకమై పోలీస్ అధికారులు సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని, నేరాల నియంత్రణపై దృష్టి సారించాలని, ప్రతికేసులో పారదర్శకంగా ఇన్వెస్టిగేషన్ చేసి బాధితులకు న్యాయం అందించాలని పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు సత్వరం న్యాయం అందించాలని, ప్రజల భద్రతకు భరోసా కల్పించాలని జోగులాంబ జోన్-7 డిఐజి. ఎల్ ఎస్ చౌహన్ తెలిపారు. వార్షిక తనిఖీల్లో భాగంగా గురువారం జోగులాంబ జోన్ డిఐజి ఎల్.ఎస్.చౌహన్ నారాయణపేట జిల్లాలోని మరికల్ సర్కిల్ కార్యాలయాన్ని, ధన్వాడ పోలీస్ స్టేషన్ ను, నారాయణపేట పోలీస్ స్టేషన్ కార్యాలయని, జిల్లా పోలీస్ కార్యాలయంను జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తో కలిసి సందర్శించి ఆయా పోలీసు స్టేషన్ ల రికార్డ్స్ ను, పరిసరాలను, పోలీస్ స్టేషన్ లో సిబ్బంది నిర్వహిస్తున్న విధులను, జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయా సెక్షన్ అధికారుల రికార్డ్స్ ను తనిఖీ చేశారు. అందులో భాగంగా ముందుగా మరికల్ సర్కిల్ కార్యాలయాన్ని పరిశీలించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.

# అస్సాగో ఇండస్ట్రీ.. సమస్య పరిష్కారం కోసం కమిటీ ఏర్పాటు

### జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి



**గోకవరం, అక్టోబర్ 24 (నిఘా న్యూస్):** కలెక్టర్ ఛాంబర్ లో పరిశ్రమలు, పర్యావరణ శాఖల అధికారులతో గురువారం కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ గుమ్మళ్ళ దొడ్డి – అస్సాగో ఇథనాయిల్ ఇండస్ట్రీస్ ద్వారా ఉత్పన్నం అయిన సమస్య పరిష్కారం కోసం వేసిన ప్రత్యేక కమిటీ సమస్య పరిష్కారం దిశగా అడుగులు వేయడం జరుగుతోందనీ పేర్కొన్నారు. ఇందు కోసం సమన్వయ శాఖల అధికారులు, గ్రామస్తులు, అస్సాగో పరిశ్రమ ప్రతినిధులతో కూడి సమస్య పరిష్కార కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అధికారుల కమిటి లో రెవిన్యూ పరిశ్రమ లు, పర్యావరణ. తదితర శాఖల అధికారులను నియమించనున్నట్లు తెలిపారు. కమిటి సభ్యులు పరిశ్రమలో కాలుష్య ప్రభావం, స్థానిక యువతకి ఉపాధి అవకాశాలు, గ్రామస్తులు పేర్కొన్న అభ్యంతరాలపై అధ్యయనం చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. గురువారం అధికారులతో కూడిన బృందం క్షేత్ర స్థాయిలో తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో రాజమండ్రి ఆర్డీఓ ఆర్ కృష్ణ నాయక్, జిల్లా పరిశ్రమల అధికారి శ్రీవనిధర్ రామన్ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎమ్ బి ఎస్ శంకర రావు, ఇండస్ట్రీస్ ప్రమోషనల్ అధికారి ప్రదీప్ కుమార్ పాల్గొన్నారు.

# ఫ్లై ఓవర్ పనులను.. పరిశీలించిన జిహెచ్ఎంసి కమిషనర్



**హైదరాబాద్, అక్టోబర్ 24 (నిఘా న్యూస్):** ఎస్అర్ డిపి అసంపూర్తిగా ఉన్న పెండింగ్ లో ఉన్న పనులను హెచ్ఎండిఎ కమిషనర్ సర్ప రాజ్ అహ్మద్ తో కలిసి పలు పనులను జిహెచ్ఎం సి కమిషనర్ ఇలాంబర్తి పరిశీలించారు. గురువారం జిహెచ్ఎంసి కమిషనర్ ఉప్పల్ ఫ్లైఓవర్ పనుల ప్రగతితో పాటు ఫలక్ నమా అర్ ఓ బి నల్గొండ చౌరస్తా ఫ్లై ఓవర్ పనులను పరిశీలించారు. ఫలక్ నామ అర్ ఓ బి రైల్వే శాఖ చేపట్టాల్సిన పనులను వెంటనే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలి అధికారులకు ఆదేశాలిచ్చారు. నల్గొండ క్రాస్ రోడ్డు ఫ్లై ఓవర్, ఉప్పల్ ఫ్లై ఓవర్ భూసేకరణ పెండింగ్ లో ఉన్నట్లు ప్రాజెక్టు ఇంజనీరింగ్ సిఈ దేవానంద్ కమిషనర్ కు వివరించడంతో భూసేకరణ పనుల వెంటనే పూర్తి చేయాలని అధికారులకు కమిషనర్ ఆదేశించారు. కమిషనర్ వెంట ప్రాజెక్టు సిఈ దేవానంద్, ఎల్ బి నగర్, చార్మినార్ జోనల్ కమిషనర్లు హేమంత్ కేశవ్ పాటిల్, వెంకన్న ఎల్ బి నగర్ జోన్ ప్రాజెక్టు ఈ.ఈ.రోహిణి ఫలనుమా, సంతోష్ నగర్, ఉప్పల్ డిప్యూటీ కమిషనర్లు అరుణ కుమారి, శైలజ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# డిబిఎఫ్ నేతకు పరామర్శల వెల్లువ

### డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దొగ్గెల తిరుపతి



**హసన్ పర్తి, అక్టోబర్ 24 (నిఘా న్యూస్):** హసన్ పర్తి మండలంలోని దేవన్నపేటకు చెందిన దళిత బహుజన ఫ్రంట్ (డీబీఎఫ్)రాష్ట్ర ఉపాధ్యక్షుడు ,ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ హన్మకొండ జిల్లా సభ్యులు చుంచు రాజేందర్ తండ్రి చుంచు వెంకటయ్య ఇటీవల మరణించగా గురువారం డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దొగ్గెల తిరుపతి, ప్రజాసంఘాల నాయకులు పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చుంచు వెంకటయ్య దేవన్నపేట గ్రామ వార్డు మెంబర్ గా పనిచేసి గ్రామ అభివృద్ధికి విశేషంగా కృషి చేశారని తన కుమారుడు చుంచు రాజేందర్ కు మహనీయుల బాటను చూపి సమ సమాజం కోసం పాటుపడేలా దోహదం చేశారని కొనియాడారు. నిరంతరం పీడిత,దళిత, అణగారిన,బహుజన, మైనారిటీ మహిళల సమస్యలపై నిరంతరం పోరాడుతూ వాటి పరిష్కారం కోసం పాటుపడుతున్న చుంచు రాజేందర్ తండ్రి వెంకటయ్య మరణం ఆయన కుటుంబంతోపాటు సమాజానికి కూడా తీరని లోటని దొగ్గెల తిరుపతి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు కలకోటి మహేందర్, మాదాసి సురేష్, మేకల సాంబయ్య, గిన్నారపు ప్రసంగి, మాదాసి శ్రీనువాస్, గిన్నారపు మైబు, మాదాసి సుదర్శన్, మాదాసి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక దందాలో వైసిపి 50 వేల కోట్ల దోపిడీ



- **ఉచిత ఇసుక పంపిణీ ఓ సువర్ణాధ్యాయం**
- **పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవింద రావు**

**శ్రీకాకుళం, అక్టోబరు 24 (నిఘా న్యూస్):** ఉచిత ఇసుక పంపిణీ ఒక సువర్ణాధ్యయం అని పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవింద రావు అన్నారు.గురువారం పాతపట్నం నియోజక వర్గంలో కొత్తూరు మండలంలో నివగాం, హిరమండలంలో ఆకుల తంపర ఇసుక ర్యాంపులను ఆయన ప్రారంభించారు. గత ప్రభుత్వం ఇసుకలో 50 వేల కోట్ల అవినీతికి పాల్పడిందంటూ ఆయన ధ్వజమెత్తారు. పారదర్శక విధానంతో నాణ్యమైన ఇసుక పంపిణీయే మా ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఉచిత ఇసుక పంపిణీ విధానం రాష్ట్ర చరిత్రలో ఓ సువర్ణాధ్యాయమని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉచిత ఇసుక పంపిణీ విధానాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఓ సువర్ణ అధ్యాయానికి నాంది పలికారని కొనియాడారు. పారదర్శక విధానంతో నాణ్యమైన ఇసుక అందించడమే మా ప్రభుత్వ లక్ష్యమని వివరించారు. ఇసుక అక్రమ వ్యాపారంలో వైసీపీ 50 వేల కోట్ల రూపాయల ప్రజాధనం కొల్లగొట్టిందని, వారు దోచుకున్న ఇసుకతో పేదలకు 10 లక్షల ఇళ్ళు కట్టి ఇవ్వవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కృష్ణారావు, మైనింగ్ అధికారులు, ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చెక్ పోస్టుల వద్ద తనిఖీలు నిర్వహించాలి

- **పిజిఆర్ఎస్ పిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి**
- **జిల్లా ఎస్పీ కెవి.మహేశ్వర రెడ్డి**





**శ్రీకాకుళం, అక్టోబరు 24 (నిఘా న్యూస్):** జిల్లా సరిహద్దు చెక్ పోస్టుల వద్ద విస్తృతంగా వాహన తనిఖీలు నిర్వహించి, గంజాయి అక్రమ రవాణా అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న పోలీసు అధికారులతో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ క్రమంలో ప్రజా పిర్యాదులు, ఎన్డిపిఎస్,సైబర్, ఎన్బిడౌబ్లు,ప్రాపర్టీ, క్రైమ్ అగైనెస్ట్ ఉమెన్ తదితర కేసులు పై సమీక్షించి కేసుల దర్యాప్తు, పరిష్కారానికి పలు ముఖ్యమైన అంశాలపై జిల్లా ఎస్పీ దిశ నిర్దేశాలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో ప్రధాన చెక్ పోస్టుల వద్ద పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండి,24/7 నిరంతరం ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి గంజాయి అక్రమ రవాణాను పూర్తిస్థాయిలో అరికట్టాలని జిల్లా ఎస్పీ సూచించారు. రైల్వే, బస్ స్టేషన్లో, ముఖ్య కుడాలల్లో పోలీసు జాగిలాలు తో సోదాలు నిర్వహించి గంజాయి మూలాలను కనిపెట్టేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి పెండింగ్ సైబర్ కేసుల దర్యాప్తుని సకాలంలో పూర్తి స్థాయిలో జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. 1930, సైబర్ పోర్టల్ ద్వారా రిపోర్టు ప్రకారం కేసులు దర్యాప్తు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. సంకల్పం యాంటీ డ్రగ్ అవేర్నెస్ కార్యక్రమంలో భాగంగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న కళాశాల, పాఠశాల విద్యార్థులు కు సైబర్ నేరాలపై, మాదక ద్రవ్యాలు వినియోగం వలన కలిగే దుష్ప్రభావాల పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. 2023 ఏడాదికి ముందు పెండింగ్ కేసుల స్టేజ్ ఆరా తీసి, దర్యాప్తు వేగవంతంగా పూర్తి స్థాయిలో జరిపి పెండింగ్ కేసులు తంగించాలని పేర్కొన్నారు. ప్రజా ఫిర్యాదుల స్వీకరణ మరియు పరిష్కారం కార్యక్రమంలో వచ్చే ప్రతి పిర్యాదిని చట్ట పరిధిలో విచారణ జరిపి, పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. పలు ముఖ్యమైన అంశాలపై జిల్లా ఎస్పీ దిశా నిర్దేశం చేశారు. నేర సమీక్ష సమావేశంలో డీఎస్పీలు సి హెచ్ వివేకానంద, ప్రసాద్ రావు, పరిపాలన అధికారి సి హెచ్ గోపీనాథ్, జిల్లాలో సిఐలు ఇమ్మానియల్ రాజు, అవతారం,పైడిపు నాయడు, ఉమా మహేశ్వర రావు, అదాం,చంద్ర మౌళి,కృష్ణా రావు,సత్య నారాయణ, తిరుపతి రావు, విజయ కుమార్,రామారావు, చిన్నం నాయుడు మంగరాజు ప్రసాద్ రావు, నాగరాజు శ్రీనివాస్, జె.శ్రీనివాసరావు, త్రినేత్రి, జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎస్ఐ పాల్గొన్నారు.



కంగ్టి మండల పరిధిలోని చాప్టా(కే)గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో ఫ్లవర్ డే నిర్వహించారు. అంగన్వాడీ టీచర్ ములిగే లింగమ్మ ఆధ్వర్యంలో ఘనంగా ఫ్లవర్ డే ను విద్యార్థుల మధ్య రకరకాల పూలతో ముగ్గులు ఇతర కార్యక్రమాలను నిర్వహించారు.
*-కంగ్టి, అక్టోబర్ 24 (నిఘా న్యూస్):*

## డాక్టరేట్ పొందిన జానకిరామ్ గౌడ్ కు సన్మానం





**తూప్రాన్, అక్టోబర్ 24 (నిఘా న్యూస్):** యునైటెడ్ థియలాజికల్ రీసెర్చ్ యూనివర్సిటీ ఆఫ్ బర్కిల్ కాలిఫోర్నియా సంస్థ, లయన్స్ క్లబ్ ద్వారా చేసిన సామాజిక సేవను గుర్తించి సిఆర్ జానకిరామ్ గౌడ్ కు డాక్టరేటును ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్డీవో జయ చంద్రారెడ్డి హైకోర్టు న్యాయవాది వెంకటస్వామి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వృద్ధులకు చీరల పంపిణీ, పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు నోటుబుక్కులు పెన్సిళ్ల పండ్ల పంపిణీ చేశారు. సన్మాన సభ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ శివానందం, కౌన్సిలర్ పల్లెర్ల రవీంద్ర గుప్తా, గురువులు రాజపంతులు పాల్గొన్నారు

## ఆర్గానిక్ ఆకు కూరలపై అవగాహన



**తూప్రాన్, అక్టోబర్ 24 (నిఘా న్యూస్):** తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలోని సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద సేంద్రీయపు ఎరువుల ద్వారా పంటలు పండించే విధానాన్ని వ్యవసాయ మిత్రుడు పోతరాజు బాలేష్ అమ్మకాలకు సిద్ధంగా ఉన్న ఆకుకూరలను విక్రయిస్తూ వాటిని తినడం వలన వచ్చే లాభాలను తెలియజేశారు. నేడు అనేక కెమికల్ క్లోరైడ్ ద్వారా పండించిన పంటలను తింటూ శరీరంలో ఉన్న అవయవాలను ఏదో ఒక రకంగా ఇబ్బందులకు గురి చేసుకుంటున్నామని తద్వారా వచ్చే తీవ్ర పరిణామాలకు దావఖానాల పాలై వేల రూపాయల లక్ష రూపాయలు ఖర్చుచేసిన ఆరోగ్యం నిలకడగా ఉండకపోవడం జరుగుతుంది. కాబట్టి ప్రతి ఒక్కరూ వర్మి కంపోస్టు ఎరువుల తయారీని తమ గృహాలలో పేరెట్లో ఆకుకూరలతో పాటు కూరగాయల మొక్కలు నాటుకొని పెంచు కోవాలని దాని ద్వారా వచ్చే కూరగాయలు ఆకుకూరలను వండుకొని తినాలని తద్వారా వచ్చే ఫలితాలను అనుభవించాలని ఆహ్లాదకరమైన ఆరోగ్యమును పెంపొందించుకోవాలని తెలిపారు.

## సిఐటియు నుండి ఏఐటీయూసీలో చేరికలు




**శ్రీకాకుళం, అక్టోబరు 24 (నిఘా న్యూస్):** ఏపీ స్వచ్ఛ్ ఆంధ్ర క్లాప్ డ్రైవర్స్ యూనియన్ ఏఐటియుసి అనుబంధ సంఘం ఆధ్వర్యంలో శ్రీకాకుళం నగర పాలక సంస్థ పరిధిలో స్వచ్ఛంధ్ర క్లాప్ డ్రైవర్లు ఏఐటీయూసీ కార్మిక సంఘంలో చేరారు. మున్సిపల్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు టి.తిరుపతి రావు, ప్రధాన కార్యదర్శి కళ్యాణి, అప్పలరాజు కండువా కప్పి సంఘంలోకి ఆహ్వానించారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న క్లాప్ డ్రైవర్ల సమస్యను ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలని, జిఓ నెంబర్ 7 ప్రకారం కనీస వేతనం రూ. 24,500 లు చెల్లించాలని, సాంకేతిక లోపాలు సరిచేసి పిఎఫ్, ఈఎస్ఐ, అమలు చేయాలని, యూనిఫామ్, కాస్మోటిక్స్ ఇవ్వాలని, వారాంతపు సెలవులు, పండుగ సెలవులు అమలు చెయ్యాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు కె.వేణు గోపాల్ సుపర్ వైజర్ సంఘం అధ్యక్షుడు ముద్దాడ రామ రావు క్లాప్ డ్రైవర్స్ యూనియన్ నాయకులు బలగ.తేజ, శశి, కృష్ణ, రాజు, గణేష్, ప్రవీణ్, మున్సిపల్ యూనియన్ నాయకులు ఎన్.పార్థసారధి, ఆర్.గణేష్, జె.గురు మూర్తి డి.రమణ, బి.కుర్మరావు, పెద్ద మని,రామచంద్ర ,తారక, సోగ్గాడు, సోషల్ మీడియా ప్రతినిధి అరుగుల రమణ తదితరులు పాల్గొన్నారు.

## బండిని దూషించిన వ్యక్తిపై చర్యల కోసం ఫిర్యాదు



**రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 24 (నిఘా న్యూస్):** కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పై సోషల్ మీడియాలో హరీష్ రెడ్డి అనే వ్యక్తి అసభ్య పదజాలంతో, వ్యక్తిగతంగా దూషించిన క్రమంలో చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన గోపి, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు రాగుల రాజిరెడ్డి రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్‌కు ఫిర్యాదు చేసి చట్టపరంగా చర్య తీసుకోవాలన్నారు.

## రచ్చబండను నిర్మించిన యాదయ్యకు సన్మానం



**వలిగొండ, అక్టోబర్ 24 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం వెంకటాపురం గ్రామం లోని రచ్చబండ సమావేశ గద్దెను తన సొంత నిధులతో నిర్మించిన కర్నేకంటి యాదయ్యని గ్రామస్థులు సన్మానించడం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కర్నెకంటి యాదయ్య మాట్లాడుతూ ఇదే విధంగా గ్రామస్తులు నాకు సహకరిస్తే రైతుల ఇబ్బందులు దృష్టిలో ఉంచుకుని కాలువల మరమ్మతుల నిమిత్తం తన సొంత నిధుల నుండి లక్ష రూపాయలు విరాళంగా ఇస్తానని, ముందు ముందు గ్రామంలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలకు తన వంతు సహకారం ఉంటుందని అన్నారు.

## ప్రతి గురువారం అన్నదానం



**గోకవరం, అక్టోబర్ 24 (నిఘా న్యూస్):** అచ్చియ పేట ఉన్న రామాలయం వద్ద సాయిబాబా భక్తులు రాయవరపు శ్రీనివాసరావు పేదలకు ప్రతి గురువారం ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. సాయిబాబా ఆలయంలో పూజలు నిర్వహించారు. బాబా ఆశీస్సులు ఉన్నంతకాలం పేద ప్రజలకు ఉచితంగా అన్నదాన కార్యక్రమాన్ని కొనసాగించడం జరుగుతుందని రాయవరపు శ్రీనివాసరావు అన్నారు. సాయిబాబా పేరుతో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం నాకు చాలా సంతోషకరంగా ఉందని ఆనందం వ్యక్తపరిచారు.

## ఉప్పల్ బస్టాండ్ లో షీ టీం నిఘా..!



**ఉప్పల్, అక్టోబర్ 24 (నిఘా న్యూస్):** ఉప్పల్ బస్టాండ్, ఉప్పల్ రింగ్ రోడ్డు ప్రాంతాల్లో ఉప్పల్ షీ టీం పోలీసుల బృందం ఎప్పటికప్పుడు కేటుగాళ్ల పై నిఘా పెడుతున్నట్లు తెలిపింది. సాధారణ ప్రయాణికుల వలే రద్దీ ప్రాంతాల్లో ఉండి మహిళలకు రక్షణగా నిలుస్తున్నారు. ఎవరూ లేరని మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే ఆట కట్టిస్తున్నారు. మహిళల పట్ల గౌరవంగా ప్రవర్తించాలని పోలీసులు సూచించారు.

## బాలికలు ఉన్నత చదువులు చదవాలి

### బషీరాబాద్ తహసీల్దార్ వై.వెంకటేష్



**తాండూరు, అక్టోబర్ 24 (నిఘా న్యూస్):** సమయం వృధా చేయకుండా, ఏకాగ్రతతో చదువుకుని పరీక్షలలో మంచి ఫలితాలు సాధించి, బాలికలు ఉన్నత చదువులు చదవాలని తహసీల్దార్ వై. వెంకటేష్ వెల్లడించారు. బషీరాబాద్ మండల కేంద్రంలోని బీ.సీ బాలికల వసతి గృహంలో తహసీల్దార్ వై. వెంకటేష్ వసతి గృహ సంక్షేమ అధికారిణి స్వప్న అద్వర్యంలో 44 మంది విద్యార్థినిలకు ప్రభుత్వం పంపిణీ చేసిన ఏకరూప దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రణాళిక ఏర్పరచుకుని, ప్రణాళిక ప్రకారం చదువుకుని ఉన్నత ఫలితాలు సాధించాలని కోరారు. బాలికలు ఉన్నత చదువులు చదువుకుంటేనే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని వివరించారు.

## రాజన్న నెల రోజుల ఆదాయం కోటి 46 లక్షలు



**వేములవాడ, అక్టోబర్ 24 (నిఘా న్యూస్):** దక్షిణ కాశీ వేములవాడ రాజరాజేశ్వర స్వామి 30 రోజుల హుండీ లెక్కింపు జరపగా రూ.కోటి,46లక్షల,16 వేల,253 రూపాయలు. 1,46,16,253 రూపాయల ఆదాయం రాగ బంగారం 211 గ్రాములు వెండి 9 కిలోల 900 గ్రాములు వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు. హుండీ లెక్కింపు నందు కార్యనిర్వహణాధికారి వినోద్ రెడ్డి ఏసీ కార్యాలయ పరిశీలకులు సత్యనారాయణ ఏ ఈ ఓ లు, పర్యవేక్షకులు, ఆలయ సిబ్బంది తోపాటు శివరామకృష్ణ భజన మండలి సేవా సమితి వారు పాల్గొనగా ఎస్పీఎఫ్, హెూమ్ గార్డు సిబ్బంది భద్రతా ఏర్పాట్లు చేశారు.

# నవంబర్ 10న యాదవుల సదర్ పండగ

**షాద్ నగర్, అక్టోబర్ 24 (నిఘా న్యూస్):** రంగారెడ్డి జిల్లా నియోజకవర్గ స్థాయి యాదవ సదర్ సమ్మేళనం సన్నాహక సమావేశాన్ని స్థానిక మల్లికార్జున మినీ ఫంక్షన్ హాల్లో ఫరూక్ నగర్ మండల సింగిల్ విండో చైర్మన్ ధారమోని బక్కన్న యాదవ్ అధ్యక్షతన జరిగింది. యాదవుల సంస్కృతి సాంప్రదాయాలను, భక్తిశ్రద్ధలతో జరుపుకునే పండుగ అని, ప్రతి సంవత్సరం దీపావళి తర్వాత జరిగే ఈ సదర్ కార్యక్రమం దేశవ్యాప్తంగా జరుగుతుంది కాబట్టి ఈ సాంప్రదాయాన్ని గత పది సంవత్సరాలుగా షాద్ నగర్ పట్టణంలో నిర్వహిస్తున్నాము కాబట్టి ఈసారి కూడా యాదవుల ఐక్యతను చాటే విధంగా ఈ పండుగను నియోజకవర్గంలోని ఆరు మండలాల యాదవులు పాల్గొనే విధంగా వారితో చర్చించడానికి ఈ సన్నాహాకా సమావేశాన్ని పెట్టడం జరిగిందన్నారు. షాద్ నగర్ నియోజకవర్గంలో వచ్చేనెల నవంబర్ 10 వ తారీకున సాయంత్రం షాద్ నగర్ ముఖ్య కూడలిలో జరుపాలని పెద్దలు నిర్ణయించారు. ఈ యొక్క కార్యక్రమంలో పార్టీలకతీతంగా ప్రతి ఒక్క యాదవుడు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో గడ్డం శ్రీనివాస్ యాదవ్, నడి కూడ రఘునాథ్ యాదవ్, నడి కూడ



యాదగిరి యాదవ్, జంగా నరసింహులు యాదవ్, తుమ్మల నరసింహ యాదవ్, షాబాద్ మల్లేష్ యాదవ్, బాత్కు దేవేందర్ యాదవ్, మెండే కృష్ణ యాదవ్, ఆలుగడ్డ ప్రవీణ్ యాదవ్, నక్క బాల్ రాజ్ యాదవ్, సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్, మన్నే నారాయణ యాదవ్, పద్మారం వెంకటేష్ యాదవ్, కాగుల పరందాము యాదవ్, దొర్న ప్రవీణ్ యాదవ్ తో పాటు వివిధ మండలాల అన్ని పార్టీల అధ్యక్షులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ సమస్యను పరిష్కరించండి: సిపిఐ

**వలిగొండ, అక్టోబర్ 24 (నిఘా న్యూస్):** వలిగొండ మండలంలోని అరూర్ గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గ్రామ శాఖ సమావేశం కామ్రేడ్ పగిడి వెంకటేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బోడ సుదర్శన్ హాజరై మాట్లాడుతూ గ్రామంలో అసంపూర్తిగా ఉన్న సిసి రోడ్లను వెంటనే పూర్తిచేయాలని అండర్ డ్రైనేజీలు లేక మురుగు నీరు అంత రోడ్డుపయికి రావడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు అకాల వర్షాల కారణంగా బజార్లు నీటి గుంతల మయమయి దోమలు ఈగలతో గ్రామాలలో ప్రజలకు వైరల్ విష జ్వరాలు వెదజల్లుతున్నాయి. వెంటనే బ్లీచింగ్ పౌడర్, దోమల మందు, గడ్డి మందులు పిచికారి చెయ్యాలి వీధి దీపాలను ఎప్పటికప్పుడు వేయించాలని ఆయన అన్నారు. ప్రత్యేక అధికారులు వెంటనే గ్రామాలను సందర్శించాలి వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పోలేపాక యాదయ్య, సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి మేడి దేవేందర్, సిపిఐ మండల



సమితి సభ్యులు సుద్దాల సాయికుమార్, బుర్ర మల్లేశం, సిపిఐ సీనియర్ నాయకులు జక్కుల లక్ష్మయ్య, చిలకమర్రి నారాయణ, గుడ్డేటి ఐలయ్య, గుడ్డటి యాదయ్య, గోగు రమేష్, సంఘీ కృష్ణ, నూకల ఉదేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల భవన సముదాయం ప్రారంభం

### ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈటల, మల్లారెడ్డి

**బోడుప్పల్, అక్టోబర్ 24 (నిఘా న్యూస్):** బోడుప్పల్ మున్సిపల్ కోర్పోరేషన్ పరిధిలోని చెంగిచెర్ల లో టెక్నిప్ ఎఫ్ఎంసి సంస్థ సహకారంతో నూతనంగా నిర్మించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవన సముదాయము ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి, బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి గౌడ్ పాల్గొన్నారు. పేద విద్యా వికాసం కోసం టెక్నిప్ సంస్థ ఆత్యాధునిక సౌకర్యాలతో తరగతి గదులు నిర్మించారు. ఈ సందర్భంగా సంస్థ వారిని అభినందించారు. అభివృద్ధి చెందుతున్న చెంగిచెర్ల పరిసర ప్రాంత విద్యార్థులకు పాఠశాల ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సింగిరెడ్డి పద్మారెడ్డి, బింగి జంగయ్య యాదవ్, కొత్త లక్ష్మీ రవి గౌడ్, కొత్త చందర్ గౌడ్, సామల పవన్




రెడ్డి, కుంభం కిరణ్ కుమార్ రెడ్డి, టెక్నిప్ ఎఫ్ఎంసీ సంస్థ ప్రతినిధులు బిఆర్ఎస్, బిజెపి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**నిజాంపేట్, అక్టోబర్ 24 (నిఘా న్యూస్):** సంగారెడ్డి జిల్లాలో గురువారం పిఎసిఎ నూతన వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోరే పార్టీ కాంగ్రెస్ అని పేర్కొన్నారు. దేశంలో 70 శాతం వ్యవసాయ రంగంపై ఆధారపడి ఉన్నాం వరి కొనుగోలు కేంద్రంలో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం 41 కిలోలు తూకం వెయ్యాలని పేర్కొన్నారు రైతులు 16 లేదా 17 శాతం మ్యాచ ర్ వచ్చే విధంగా వడ్లు ఎండబెట్టాలని రైతులకు తెలియజేశారు. రైతు పండించిన ప్రతి పంట ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. రైతు పండించిన ప్రతి పంటకు గిట్టుబాటు ధర అందించి,అన్ని విధాలుగా ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎ వైస్ చైర్మన్ మధిర రవి, డి సి ఓ కిరణ్ కుమార్, పిఎ సి ఎ చైర్మన్ అశోక్ ఏవో ఆసియా బేగం ఏఈఓ వంశీకృష్ణ మాజీ ఎంపిటిసి లింగారెడ్డి. ఎంపీపీ సాయి రెడ్డి కాంగ్రెస్ మండల అధ్యక్షులు శంకర్ గౌడ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాధాకృష్ణ జాల శంకర్



నారాయణరెడ్డి జింకల వెంకటేశం ముషీకిన్ పటేల్. మన్నె కృష్ణ. గోబుల సంగమేష్ తదితరులు పాల్గొన్నారు.

# డోర్నకల్ పోలీసుల బైక్ ర్యాలీ: సీఐ భూక్య రాజేష్

**డోర్నకల్, అక్టోబర్ 24 (నిఘా న్యూస్):** విధి నిర్వహణంలో ప్రాణత్యాగం చేసి అమరులైన పోలీసులకు నివాళిగా డోర్నకల్ సిఐ భూక్యా రాజేష్ అధ్వర్యంలో మున్సిపల్ కేంద్రం లోని రైల్వే స్టేషన్ నుండి బైపాస్ రోడ్డు వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పోలీసులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐ రాజేష్, మాట్లాడుతూ విధి నిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాల గుర్తుగా బైక్ ర్యాలీ నిర్వహించామని అన్నారు. ప్రజల రక్షణ కోసం పోరాటంలో ప్రాణాలు పోతున్నాయని తెలిసి కూడా దేశం కోసం ప్రాణాలు అర్పించే వారే పోలీసులు అన్నారు. వారి త్యాగంతో ప్రజలు స్వేచ్ఛగా తిరుగుతున్నారని అన్నారు. వారి గుర్తుగా వివిధ కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వంశీ చందర్ కానిస్టేబుల్స్ మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న మాదా శ్రీనివాస్ కాల సుమేర్జన్ పట్టణ



ప్రజలు వివిధ సంఘాల నాయకులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు కంప్యూటర్లు అందజేసిన మంత్రి



**ఏటూరు నాగారం, అక్టోబర్ 24 (నిఘా న్యూస్):** జెడ్పీ హెచ్ ఎస్ ప్రభుత్వ పాఠశాల కంప్యూటర్ ల్యాబ్ లో సిఎస్ఆర్ నిధులు మౌరిటెక్ ఐటి సంస్థ సౌజన్యంతో జిల్లాకు వంద కంప్యూటర్లను సరఫరా చేయగా అందులో పది కంప్యూటర్లను గురువారం ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్, ఐటిడిపిఏ చిత్ర మిశ్రాతో కలిసి మంత్రి సీతక్క విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ విద్యార్థులకు భవిష్యత్తులో విద్య ఎంతగానో ఉపయోగపడుతుందని, విద్యతో పాటు విజ్ఞానం, క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలని సూచించారు. విద్యార్థులు తమకు నచ్చిన సబ్జెక్టులను ఎంచుకొని ఇతర విద్యార్థులతో పోటీపడుతూ విద్యలో రాణించాలని సూచించారు. రానున్న రోజులలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచాలని, అన్ని పాఠశాలల్లో డిజిటల్ తరహాలో విద్యార్థులకు విద్యను అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పాణినీ, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఐక్యరాజ్య సమితి సమావేశాలకు ఎంపీ శబరి

### భారత ప్రతినిధిగా న్యూయార్క్ లో నవంబర్ నెలలో 18-22న జరిగే సమావేశాలకు హాజరు



**నంద్యాల, అక్టోబర్ 24 (నిఘా న్యూస్):** నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి కి మరో గౌరవ ఆథిత్య ఆహ్వానం అందింది. 79వ యునైటెడ్ నేషన్స్ జనరల్ అసెంబ్లీ సమావేశాలు అమెరికా దేశం న్యూయార్క్ నగరంలో నవంబర్ నెలలో 18-22 వరకు జరుగనున్నాయి. న్యూయార్క్లో జరిగే ఐక్యరాజ్యసమితి సమావేశంలో మన భారత దేశానికి ప్రాతినిధ్యం వహిస్తూ నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి మరో గౌరవం దక్కింది. ఐక్యరాజ్య సమితి సమావేశాలకు భారతదేశ ప్రతినిధిగా మాట్లాడేందుకు అవకాశం కల్పించిన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు. దేశ ప్రజల గొంతును అంతర్జాతీయ వేదికలపై సగర్వంగా చాటుతానని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి గురువారం చెప్పారు.

## స్మశాన వాటికలను శుభ్రం చేయించిన కార్పొరేటర్ ప్రభుదాస్



**మౌలాలి, అక్టోబర్ 24 (నిఘా న్యూస్):** రానున్న దీపావళీ, ఆల్ సోల్స్ డే సందర్భంగా మీర్ పేట హౌసింగ్ బోర్డు కాలనీ డివిజన్ పరిధిలో లక్ష్మీనగర్ కాలనీ హిందూ, క్రైస్తవ స్మశానవాటికలలో మున్సిపల్ సిబ్బంది సహాయంతో గురువారం స్థానిక కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్ శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ప్రభుదాసు మాట్లాడుతూ మాట్లాడుతూ పూర్వీకులను స్మరించుకుంటూ కుటుంబ సభ్యులను సమాధి చేసిన ప్రదేశంలో దీపాలు వెలిగించి హిందూ కుటుంబ సభ్యులందరూ సమాధుల వద్దకు వెళ్లి పూలతో సమాధులను అలంకరించి, పండుగ రోజు కుటుంబ సభ్యులంతా సాయంత్రం అక్కడే గడుపుతారని అన్నారు. అదే విధంగా క్రైస్తవ సోదరులు కూడా వారి కుటుంబంలో చనిపోయిన వారి గౌరవార్థం, జ్ఞాపకార్థం వారిని స్మరించుకుంటు ఆల్ సోల్స్ దేని జరుపుకుంటారని ఈ రెండు కార్యక్రమాల దృష్ట్యా ఇక్కడకు వచ్చే హిందూ, క్రైస్తవ సోదరుల సౌకర్యార్థం స్మశానవాటికలు శుభ్రం చేయిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు సిబ్బందితో పాటు జవాన్ యాదగిరి, ఎస్ఎస్సి గోవర్ధన్ రెడ్డి, స్థానిక నాయకులు వెంకటచారి తదితరులు పాల్గొన్నారు.


## చిన్నారిపై అత్యాచారం

### నిందితుడిని ఉరి తీయాలని జై భీమ్ సేన డిమాండ్




**వలిగొండ, అక్టోబర్ 24 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం గోపరాజుపల్లి జై భీమ్ సేన అధ్యక్షులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా బౌరంపేట గ్రామంలో అభం శుభం తెలియని ఎరుగని నాలుగు సంవత్సరాల భవిష్య దళిత పసిబిడ్డ చిన్నారి పైన అత్యాచారం చేసిన యోగి అనేవాణ్ణి తక్షణమే ఉరి తీయాలని జై భీమ్ సేన అధ్యక్షులు వల్లమల్ల రత్నయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిన్నపిల్లలకు రక్షణ కరువైపోయిందని ఆయన అన్నారు. స్కూల్ స్కూల్స్ కాలేజీలు అనాధ శరణాలు హాస్టల్లో ఇలా అన్ని చోట్ల అత్యాచారాలు జరుగుతూనే ఉన్నాయి. ఇలాంటి సంఘటనలు జరగకుండా నిందితుని ఉరిశిక్ష లేదా ఎన్కౌంటర్ చేయాలని డిమాండ్ చేశారు.

## టిడిపి గూటికి నిడుగుర్తి సర్పంచి



**వాకాడు, అక్టోబర్ 24 (నిఘా న్యూస్):** మండల పరిధిలోని నిడిగుర్తి సర్పంచ్, వైకాపా నాయకుడు, తీర ప్రాంత ప్రధాన, సీనియర్ రాజకీయ నాయకుడు దువ్వూరు అజిత్ కుమార్ రెడ్డి ప్రధాన అనుచరుడు, మల్లాపు నాగరాజు టిడిపి గూటికి చేరినట్లుగా అర్థమవుతుంది. గురువారం వాకాడులో జరిగిన పల్లె వెలుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొనగా సర్పంచ్ నాగరాజు ఎమ్మెల్యేని ఘనంగా సత్కరించారు. ఇప్పటికే దువ్వూరు అజిత్ కుమార్ రెడ్డి వైకాపా ప్రాథమిక సభ్యత్వానికి గత నెల రోజుల క్రితం రాజీనామా చేసిన విషయం అందరికీ తెలిసిందే. ఈరోజు ఆయన ప్రధాన అర్చకుడు, ఎమ్మెల్యేను కలవడంలో ప్రాధాన్యత సంతరించుకున్నది. అజిత్ కుమార్ రెడ్డి టిడిపిలోకి అధికారికంగా చేరి సైకిల్ ఎక్కితే, తీర ప్రాంతంలోని ఆ నాలుగు పంచాయతీలు టిడిపి బలోపేతం కావడం తథ్యం. ఆ నాయకుడితోపాటు పలువురు వైసీపీ నాయకులు సైకిల్ ఎక్కేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిసింది.

## నిజాంపేట్ లో బంద్ సంపూర్ణం



**నిజాంపేట్, అక్టోబర్ 24 (నిఘా న్యూస్):** సంగారెడ్డి జిల్లా గురువారం సికింద్రాబాద్ లోని హైదరాబాద్ ముత్యాలమ్మ ఆలయ విగ్రహ ధ్వంసం చేసిన వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రాష్ట్రవ్యాప్తంగా ఆలయాలు ధ్వంసం చేస్తున్న దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ, నిజాంపేట్ హిందూ దేవాలయాల సమితి పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నిజాంపేట్ లో బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమా సంగమేశ్వర్ దేవాలయం నుండి బస్టాండ్ వరకు ర్యాలీ తీసి ధర్నా చేశారు. నిజాంపేట్ లో బంద్ ఒంటి గంట వరకు సంపూర్ణంగా పాటించారు. అనంతరం రెవెన్యూ అధికారి మండల తహసిల్దార్ నాగజ్యోతికి వినతిపత్రం అందజేసి బంద్ ను విరమించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామస్తులు యువత బందులో పాల్గొన్నారు.



బాగ్ అంబర్ పేట్ డివిజన్లోని ఆంధ్ర బ్యాంక్ చౌరస్తాలో జరిగిన కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులకు చెత్త రిక్షాలను పంపిణీ చేసిన కార్పొరేటర్ పద్మ. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకుడు వెంకటరెడ్డి, ఎస్ఎఫ్ఏలు ఆధిల్, హరినాథ్ గౌడ్, నర్సింగరావు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.
*-అంబర్ పేట్, అక్టోబర్ 24 (నిఘా న్యూస్):*

## కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### సూర్యాపేట జిల్లా సభ్యత్వ నమోదు అధికారి మర్రి మోహన్ రెడ్డి



**మోత్కూరు, అక్టోబర్ 24 (నిఘా న్యూస్):** కేంద్ర ప్రభుత్వ పథకాలను గడపగడపకు తీసుకెళ్లి బిజెపి పార్టీ సభ్యత్వాలను చేయించాలని సూర్యాపేట జిల్లా సభ్యత్వ నమోదు అధికారి మర్రి మోహన్ రెడ్డి అన్నారు. గురువారం మోత్కూర్ లో నియో స్పోర్ట్స్ క్లబ్ లో బిజెపి పట్టణ అధ్యక్షులు పోచం సోమయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభ్యత్వ నమోదు సమీక్ష సమావేశంలో బూతు అధ్యక్షులు, జిల్లా కమిటీ నాయకులతో మాట్లాడారు. వచ్చే స్థానిక సంస్థల్లో గెలుపొందాలంటే ప్రతి బూత్ కు తప్పనిసరిగా 300 సభ్యత్వాలకు తక్కువ కాకుండా చేయించాలని భవిష్యత్తులో రాష్ట్రంలో బిజెపి పార్టీ అధికారంలోకి రావాలంటే స్థానిక సంస్థల్లో గెలిస్తేనే అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధిస్తామని అన్నారు. అధికార పార్టీ మోసపూరితమైన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలను ఏ విధంగా మోసం చేస్తున్నారో ప్రజల్లోకి తీసుకువెళ్లి వారిని చైతన్యం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి నియోజకవర్గం కన్వీనర్ కాపే రవి,కో కన్వీనర్ కూరాకుల వెంకన్న,జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా, అడ్డగూడూర్ మండల అధ్యక్షులు సైదులు,జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్, ఏనుగు జితేందర్ రెడ్డి,పట్టణ నాయకులు చేకూరు మల్లేశం, ముత్తినేని తిరుమలేష్,ఎడ్ల రాము,తీగల శ్రీధర్,అన్నెపు సత్యనారాయణ, పోల్కం శివ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి సభ్యత్వ నమోదును ప్రారంభించిన నేతలు



**అంబర్ పేట, అక్టోబర్ 24 (నిఘా న్యూస్):** భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రచార కార్యదర్శి జి.మల్లేష్, హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి అచ్చిని రమేష్ ఆధ్వర్యంలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. బాగ్ అంబర్ పేట్ అయ్యప్ప దేవాలయం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జి.ఆనంద్‌గౌడ్, ఓబీసీ మోర్చా జిల్లా ఇన్చార్జి కాలేరు రామోజీ వంజరిలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ప్రగతి కోసం ప్రతి ఒక్కరు భారతీయ జనతా పార్టీ సభ్యత్వం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సి కృష్ణగౌడ్, ఇ.అజయ్ కుమార్,ఎస్.శ్యామ్ రాజ్,చుక్కా జగన్,వెంకట్ స్వామి గౌడ్,ఎం.బి.కిషోర్ కుమార్,రోహిత్ రాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పట్ట పగలు వెలుగుతున్న వీధి దీపాలు

### సిబ్బంది నిర్లక్ష్యంతో విలువైన విద్యుత్ వృధా



**అంబర్ పేట, అక్టోబర్ 24 (నిఘా న్యూస్):** బాగ్ అంబర్ పేట్ డివిజన్ లోని పలు ప్రాంతాల్లో గత కొంతకాలంగా పట్టపగలు వీధి దీపాలు వెలుగుతున్న జిహెచ్ఎంసి సిబ్బంది పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రధానంగా గౌడ సంఘం ఎదురు లైన్, పాత కాంపౌండ్, పాముల బస్తీ తదితర ప్రాంతాల్లో పట్టపగలు వీధి దీపాలు వెలుగుతూనే ఉన్నాయని వారు తెలిపారు. రాత్రి పగలు అనే తేడా లేకుండా వీధి దీపాలు వెలుగుతుండడంతో విలువైన కరెంటు వృధా అవుతుందని వారు పేర్కొంటున్నారు. పాడైపోయిన వీధిదీపాలకు మరమ్మత్తులు చేయడంలో నిర్లక్ష్యం వహించే జిహెచ్ఎంసి ఎలక్ట్రికల్ విభాగము అధికారులు, సిబ్బంది కనీసం పగలు వెలుగుతున్న వీధి దీపాలను ఆర్పడం లేదని వారు ఆరోపించారు. ఇప్పటికైనా జిహెచ్ఎంసి ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరారు.

# పరదాల చాటున ఆక్రమ నిర్మాణాలు

- **జీ ప్లస్ టూ పర్మిషన్ తో ఐదారంతస్తుల అదనపు నిర్మాణం**
- **తక్కువ స్థలంలో కమర్షియల్ భవనాల నిర్మాణం**
- **ఫిర్యాదులు అందుతున్నా పట్టించుకోని జిహెచ్ఎంసి**

అంబర్ పేట, అక్టోబర్ 24 (నిఘా న్యూస్): కాచిగూడ డివిజన్ లోని బర్కత్ పురా డిపో పరిసరాల్లో కొంతమంది భవన యజమానులు, బిల్డర్లు నిబంధన విరుద్ధంగా ఆక్రమ నిర్మాణాలను చేపడుతున్నట్లు ఆరోపణలు సర్వత్రా వెల్లువెత్తుతున్నాయి. జిహెచ్ఎంసి నిబంధనలను తుంగలో తొక్కి ఈ ప్రాంతంలో బహిరంగంగా ఆక్రమ నిర్మాణాలు చేపడుతున్న సర్కిల్ 16 టౌన్ ప్లానింగ్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి. కొంతమంది భవన యజమానులు, బిల్డర్లు తక్కువ స్థలంలో ఏకంగా బహుళ అంతస్తుల కమర్షియల్ భవనాలను నిర్మిస్తున్నారు. జిహెచ్ఎంసి నుంచి జిప్లస్ టూ అనుమతి తీసుకొని నిబంధనలకు విరుద్ధంగా ఐదారు అదనపు అంతస్తుల నిర్మాణాలు చేపడుతున్నారు. అలాగే జనవాసాల నడుమ ఏమాత్రం సెట్ బ్యాక్ లేకుండా తక్కువ స్థలంలో కమర్షియల్ భవనాల నిర్మాణాలు చేపడుతూ పార్కింగ్ స్థలాల్లో సైతం నిబంధనలకు విరుద్ధంగా గదులను, అలాగే పై భాగంలో పెంట్ హౌస్ నిర్మాణాలు చేపడుతున్నారు. ఈ ఆక్రమ నిర్మాణాలపై జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ ఏసిపి, సెక్షన్ ఆఫీసర్లకు ప్రజల ఫిర్యాదులు చేస్తున్న వారు పట్టించుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి. ముందస్తుగానే భవన యజమానులు టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బందికి అదనపు అంతస్తులకు, పెంట్ హౌస్‌కు ఇంత చొప్పున డబ్బులు సమర్పిస్తుండడంతో, పౌరులనుండి ఫిర్యాదులు అందిన అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఆక్రమ నిర్మాణాలపై ప్రజల నుంచి ఫిర్యాదులు పెద్ద ఎత్తున అందుతున్న ఈ పరిస్థితుల్లో భవన యజమానులు, బిల్డర్లు ఏమాత్రం పట్టించుకోకుండా నిర్మాణాలను కొనసాగిస్తూనే ఉన్నారని పలువురు ఆరోపిస్తున్నారు. తమ ఫిర్యాదులను అందుకున్న టౌన్ ప్లానింగ్ అధికారులు ఆక్రమ నిర్మాణదారులకు కనీసం నోటీసులు జారీ చేయడానికి సైతం జంకుతున్నారని వారంటున్నారు. ప్రస్తుతం కాచిగూడ డివిజన్ లోని బర్కత్ పుర డిపో పక్కన అమ్మవారి దేవాలయం సమీపంలో ఓ భవన యజమాని 300 చదరపు గజాల స్థలంలో జి ప్లస్ 2 పర్మిషన్ తీసుకుని అదనంగా ఆరు అంతస్తుల భవనాన్ని నిర్మిస్తున్నాడని స్థానికులు తెలిపారు. అదేవిధంగా డిపో ఎదురు లైన్ లో మరో భవన యజమాని నిబంధనలకు విరుద్ధంగా సెల్లార్ తీసి అదనంగా ఏడంతస్తుల భవనాన్ని నిర్మిస్తున్నాడని వారు ఆరోపించారు. ఈ రెండు ఆక్రమ నిర్మాణాలపై జిహెచ్ఎంసి సర్కిల్ 16 టౌన్ ప్లానింగ్ ఏసీపీకి, సెక్షన్ అధికారికి ఫిర్యాదు చేసిన వారు ఎలాంటి చర్యలు తీసుకోలేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలోనే డిపో ఎదురుగా భవన యజమాని బుధవారం అర్ధరాత్రి భవనంపై మరో అంతస్తులకు సంబంధించి స్లాబ్ వేశాడని తెలిపారు. ఇప్పటికైనా జిహెచ్ఎంసి కమిషనర్, ఉన్నతాధికారులు స్పందించి బర్కత్ పుర డిపో పరిసరాల్లో జోరుగా సాగుతున్న ఆక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.




## రాణా సెంటర్లో.. ప్రతిపాదిత వంతెన నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలి



**గోకవరం, అక్టోబర్ 24 (నిఘా న్యూస్):** స్థానిక రాణా సెంటర్లో పాత ఇరుకు వంతెన స్థానంలో ప్రతిపాదిత నూతన వంతెన నిర్మాణాన్ని వెంటనే చేపట్టేలా స్థానిక ఎమ్మెల్యే చొరవ చూపాలని మండల బిజెపి నాయకులు కోరారు.గురువారం రాణా సెంటర్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బిజెపి నాయకులు మండల బిజెపి అధ్యక్షులు సత్తి వెంకటరెడ్డి, ప్రధానకార్యదర్శి ఇనకోటి దొర మాట్లాడారు. సుమారు 78 సంవత్సరాల క్రితం బ్రిటిష్ వారి కాలంలో పాదచారులు, ఎడ్లబండ్ల రాకపోకలు కోసం నిర్మించిన ఎస్ ఆకారంలో ఉన్న ఇరుకు వంతెన నేడు భారీ వాహనాలు రాకపోకలతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. పధ్నాలుగు నెలల క్రితం గత ప్రభుత్వంలో నూతన వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేశారని, దీనికి సుమారు 10 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసిందని అయినప్పటికీ గత పాలకుల నిర్లక్ష్యంతో నిర్మాణాన్ని మొదలుపెట్టలేదని వారు విమర్శించారు. కేంద్రం మంజూరు చేసిన నిధులు వెనక్కి పోయే ప్రమాదముందని, ఏ కారణంచేత వంతెన నిర్మాణం నిలిచిపోయిందో ఆ సమస్యపై స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకుని పరిష్కరించాలని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను మండల బిజెపి తరఫున కోరుతున్నామని అన్నారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు బత్తుల వెంకన్నబాబు, ఇతర నాయకులు ముప్పిడి నాగేశ్వరరావు,కరిబండి వెంకటేశ్వరరావు, సిద్దా శ్రీనివాసరావు మైపాల దుర్గారావు, కామి శెట్టి నాగేశ్వర రావు, పెద్దిరెడ్ల సత్యనారాయణ ఉన్నారు.

# దశలవారీగా నిధులు విడుదల

- **కార్పొరేటర్ పుష్ప విజ్ఞప్తి మేరకు జిహెచ్ఎంసి కమిషనర్ స్పందన**
- **డ్రైనేజీ పనులకు నిధులు ఇవ్వండని జలమండలికి విజ్ఞప్తి**





**పటాన్ చెరు, అక్టోబర్ 24 (నిఘా న్యూస్):** జిహెచ్ఎంసి నూతన కమీషనర్ గా బాధ్యతలు చేపట్టిన ఇలంబర్తిని రామచంద్రపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్ప గురువారం కలిశారు. నగరంలోని జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. డివిజన్ పరిధిలోని ప్రధాన సమస్యలను వివరించారు. మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్, థీమ్ పార్క్, మీట్ మార్కెట్, రాయసముద్రం చెరువు సుందరీకరణ, హిందూ స్మశానవాటికలో అభివృద్ధితో పాటు డివిషన్ పరిధిలో సీసీ రోడ్డుల కొరకు ప్రతిపాదనలు అందజేశారు. కమీషనర్ సానుకూలంగా స్పందించి విడతల వారీగా నిధులు మంజూరు చేస్తానని, త్వరలోనే అన్ని విభాగం అధికారులతో కలిసి డివిజన్ లో పర్యటిస్తానని అని హామీ ఇచ్చినట్టు కార్పొరేటర్ పుష్ప తెలిపారు. డ్రైనేజీ పైపు లైన్ పనులకు నిధులు ఇవ్వండి ఖైరతాబాద్ లో ఉన్న జలమండలి కార్యాలయంలో జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డిని కార్పొరేటర్ పుష్ప నగేష్ గురువారం కలిశారు. రామచంద్రపురం డివిజన్ లోని సాయి జ్యోతి నగర్, శ్రీనివాస్ నగర్, మల్లికార్జున నగర్, మయూరి నగర్, శ్రీ సాయి నగర్, కాకతీయ నగర్, అశోక్ నగర్, జ్యోతి నగర్, కానుకుంటలో తీవ్రమైన సీవరేజ్ సమస్య ఉన్నదని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం పనుల కోసం రూ 5.08 కోట్ల నిధుల మంజూరు చేయాలని వినతపత్రం అందించారు. జలమండలి ఎండి అశోక్ రెడ్డి సానుకూలంగా స్పందించారని, విడతల వారీగా నిధులు మంజూరు చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని కార్పొరేటర్ పుష్ప తెలిపారు.

# సిరిసిల్ల టు సిద్దిపేట ఫోర్‌లేన్ రహదారి

- **మలుపులు లేకుండా రోడ్డు నిర్మాణానికి డీపీఆర్**
- **మానేరు వాగుపై మరో వంతెన ₹1100 కోట్లతో పనులు, 150 అడుగుల కోసం భూసేకరణ**



**రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 24 (నిఘా న్యూస్):** ధార్మికక్షేత్రం వేములవాడ, కార్మికక్షేత్రం సిరిసిల్ల నుంచి హైదరాబాద్ వెళ్లేందుకు కొత్త రహదారి రూపుదిద్దుకోనుంది. సిరిసిల్ల-సిద్దిపేట మధ్య 36 కిలోమీటర్ల డబుల్ రోడ్డుపై 25 ప్రదేశాల్లో ప్రమాదకరమైన మలుపులున్నాయి. ఈ రోడ్డు కాకుండా కొత్తగా 150 అడుగుల(ఫీట్ల) వెడల్పుతో మరో జాతీయ రహదారి(ఎన్‌హెచ్) నిర్మాణానికి 11 వందల కోట్లతో కేంద్రం అనుమతించగా అలైన్‌మెంట్ ఖరారైంది. సిద్దిపేట జిల్లా దుద్దెడ నుంచి రాజీవ్ రహదారి కాకుండా కొత్తగా మరో రహదారిని 54 కిలోమీటర్ల మేర సిరిసిల్ల వరకు నిర్మించనున్నారు. దీని కోసం డిటేయిల్డ్ ప్రాజెక్టు రిపోర్టు (డీపీఆర్) జాతీయ రహదారుల విభాగం సిద్ధం చేసింది. సూర్యాపేట నుంచి సిరిసిల్ల వరకు 184 కిలోమీటర్ల 365బీ రోడ్డును కేంద్ర ప్రభుత్వం విస్తరిస్తోంది. ఇరుకుగా ఉన్న ఈ రోడ్డుపై అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. సిద్దిపేట జిల్లా దుద్దెడ నుంచి సిరిసిల్ల వరకు కొత్తగా నాలుగు వరుసలుగా 20 మీటర్ల వెడల్పుతో రోడ్డు వేయాలని నిర్ణయించింది. ఎన్‌హెచ్ 365బీలో భాగంగా 54 కిలోమీటర్ల గ్రీన్‌ఫీల్డ్ హైవేగా కొత్త రోడ్డు నిర్మించనున్నారు. దుద్దెడ నుంచి మర్పడగ, సిద్దిపేట అర్బన్ మండలం పరిధిలోని తడ్కపల్లి, ఎన్సాన్‌పల్లి, బూర్గుపల్లి, గుండావాలీ ఖుర్దు, సిద్దిపేటరూరల్ మండల పరిధిలోని పుల్లూరు, చిన్నకోడూరు మండల పరిధిలోని రామంచ, గంగాపూర్, నారాయణరావుపేట మండలం పరిధిలోని మల్యాల, గుర్రాలగొంది, జక్కాపూర్, రాజన్నసిరిసిల్ల జిల్లా పరిధిలోని తంగళ్లపల్లి మండలం జిల్లెల్ల, రామచంద్రాపూర్, నేరెళ్ల, సారంపల్లి, బద్దెనపల్లి, మండెపల్లి, తంగళ్లపల్లి, సిరిసిల్లఅర్బన్ పరిధిలోని రగుడు కలెక్టరేట్ క్రాస్‌రోడ్డు వరకు కొత్తరోడ్డు నిర్మాణానికి ప్రతిపాదించారు. సిరిసిల్లమానేరు వాగుపై మరో కొత్త వంతెన నిర్మించనున్నారు. జాతీయ రహదారుల విభాగం భారత ప్రభుత్వ గెజిట్ నోటిఫికేషన్ ద్వారా సంయుక్త సర్వేలకు ఆదేశాలు జారీ అయ్యాయి. రాజన్నసిరిసిల్ల జిల్లా పరిధిలో విద్యుత్ పంపిణీ సేవలు అందించే 'సెస్' సంస్థ అధికారులు ప్రతిపాదిత రోడ్డులో ఉన్న విద్యుత్ లైన్ల షిఫ్టింగ్‌కు అయ్యే ఖర్చు అంచనాలను క్షేత్రస్థాయి సర్వే చేయాలని ఆదేశించారు. ఈ రోడ్డు నిర్మాణానికి డీపీఆర్ అందించే ధృవ కన్సల్టెన్సీ ఏజెన్సీతో కలిసి సంయుక్త సర్వేలు చేయాలని 'సెస్' మేనేజింగ్ డైరెక్టర్‌ను నేషనల్ హైవే విభాగం ఈఈ ఆదేశించారు. ఈమేరకు క్షేత్రస్థాయిలో సర్వేలు సాగుతున్నాయి.

## మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ దిష్టిబొమ్మ దహనం

### కోమటిరెడ్డి వెంకటరెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన గాదరి



**అడ్డగూడూరు, అక్టోబర్ 24 (నిఘా న్యూస్):** అడ్డగూడూరు మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. నల్లగొండలో జరిగిన మీడియా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిపై మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ అనుచిత వాక్యాలు చేయడంపై నిరసన తెలిపిన యూత్ కాంగ్రెస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే కిషోర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం అడ్డగూడూరు పోలీస్ స్టేషన్ లో ఆయనపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పలువురు యూత్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో మంత్రి పదవిని సైతం లెక్కచేయకుండా రాజీనామా చేసిన ఉద్యమ నాయకుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. అలాంటి నాయకుని పై అనుచిత వాక్యాలు చేయడం సిగ్గుచేటు అన్నారు.మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ తక్షణమే సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రి వెంకట్ రెడ్డికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మేకల పవన్,బాలెంల మహేందర్,బండ నరేందర్,పనికెర సూర్య కుమార్, బాలెంల జీవన్, పోలేపాక ఉపేందర్, ఉడుగు మల్లేష్, పెరుమండ్ల నిఖిల్, గూడపు ప్రవీణ్, బోడ సన్ని తదితరులు పాల్గొన్నారు.

## పశు యాజ మాన్యంలో ఆధునిక పద్దతులు

### శ్రీ వెంకటేశ్వర పశు వైద్య కళాశాలలో జాతీయ సదస్సు



**ప్రొద్దుటూరు, అక్టోబర్ 24 (నిఘా న్యూస్):** పశు యాజమాన్యంలో ఆధునిక పద్దతులు అవలంబించాలని గోపవరంలోని శ్రీ వెంకటేశ్వర పశు వైద్య కళాశాలలో జరుగుతున్న జాతీయ సదస్సులో వక్తలు తెలిపారు. రెండవ రోజు గురువారం పాడి పశు పోషణ, ఆధునిక పద్దతుల ద్వారా ఎలా మెరుగుపరిచి అధిక పాలు, మాంసం, గ్రుడ్లు పొందవచ్చనే అంశాలపై అసిస్టెడ్ రిప్రొడక్టివ్ టెక్నాలజీ ద్వారా ఉత్పాదక శక్తిని పశువులలో ఎలా పెంచవచ్చని పలు అంశాలపై పరిశోధనా పత్రాలను ప్రజెంట్ చేశారు. ఈ సందర్భంగా వారికి మెమొంటోలు, సర్టిఫికేట్ల ద్వారా సత్కరించారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

## పాఠశాల తరగతి గదులకు త్వరలో మరమ్మత్తులు

### ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి



**ప్రొద్దుటూరు, అక్టోబర్ 24 (నిఘా న్యూస్):** స్థానిక నడింపల్లెలోని మున్సిపల్ హైస్కూల్‌లోని కొన్నిరూములలో గోడలు దెబ్బతిన్నాయన్న విషయాన్ని వార్డు కౌన్సిలర్ సరిత, ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి దృష్టికి తీసుకెళ్ళగా, గురువారం ఆయన పాఠశాలను సందర్శించి పాఠశాల ఆవరణమును పరిశీలించి త్వరలోనే అన్నీ రిపేరులను చేయిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థుల హాజరు రిజిష్టరును పరిశీలించి వారితో నాలుగు రోజుల క్రితం మాట్లాడారు. కార్యక్రమంలో వార్డు మాజీ కౌన్సిలర్ చింతకుంట జయలింగారెడ్డి, కందుకూరి అనసూయ పాఠశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

# పేదింటి బిడ్డలకు తులం బంగారం బాకీపడ్డ కాంగ్రెస్

### కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే సబితా రెడ్డి



**పహాడీషరీఫ్, అక్టోబర్ 24 (నిఘా న్యూస్):** కళ్యాణ లక్ష్మి పథకంతో బాల్యవివాహాలు తగ్గుముఖం పట్టాయని మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. తుక్కుగూడ మున్సిపల్ కార్యాలయంలో చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మహేశ్వరం మండల ఎమ్మార్వో సైదులుతో కలిసి అధికారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మేనమామ లాగా పేదింటి ఆడబిడ్డలకు వివాహ సందర్భంగా ఆర్థిక సాయం అందజేశారు అన్నారు. దీంతో బాల్య వివాహాలు తగ్గుముఖం పడుతున్నాయన్నారు. కళ్యాణ లక్ష్మి ఇచ్చిన మహిళలందరికీ సీఎం రేవంత్ రెడ్డి తులం బంగారం బాకీ ఉన్నారన్నారు. దీపావళి పండుగ ముందుగా చెక్కులు అందజేయడంతో మహిళలు సంతోషంగా ఉన్నారన్నారు. అనంతరం తుక్కుగూడ మున్సిపల్ చైర్మెన్ హేమలత గౌడ్ మాట్లాడుతూ ఆడబిడ్డల వివాహాలకు కానుకలు ఇవ్వడం వలన వారిపై భారం తగ్గుతుందని అని అన్నారు. తెలంగాణ ప్రభుత్వాన్ని ఈ కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం ఇలాగే కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ భవాని వెంకట్ రెడ్డి, మాజీ చైర్మన్ మధుమోహన్, ఫ్లోర్ లీడర్ శివ కుమార్, కౌన్సిలర్స్ బోధ యాదగిరి రెడ్డి, రాజమోని రాజు ముదిరాజ్, జపాల భావన సుధాకర్, బూడిద తేజస్విని శ్రీకాంత్ గౌడ్, బాకి విలాస్, సప్పిడి లావణ్య రాజు ముదిరాజ్, రెడ్డిగల్ల సుమన్, బాదావత్ రవి నాయక్, కమిషనర్ వెంకట్రామ్, మేనేజర్ పర్వతాలు, సోషల్ మీడియా ఇన్చార్జి శాపురం ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ ను అంటించు కోకండి

### అవగాహన సదస్సు నిర్వహించిన వైఆర్ జి కేర్ స్వచ్ఛంద సంస్థ



**మేడ్చల్, అక్టోబర్ 24 (నిఘా న్యూస్):** మేడ్చల్ పట్టణ పరిధిలోని 9వ వార్డు గిర్మాపూర్ గ్రామంతో పాటు జిల్లా గ్రంథాలయంలో వై.ఆర్.జి కేర్ ఎన్.జి.ఓ వారి ఆధ్వర్యంలో ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా జోనల్ సూపర్వైజర్ యశోద మాట్లాడుతూ ప్రతి ఒక్కరు హెచ్ఐవి వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు.సి ఎల్ డబ్ల్యూ ఎం. దివ్య మాట్లాడుతూ హెచ్ఐవి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ ఇన్చార్జి నాగవేణి,ప్రవళిక తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఏ ఛాంపియన్‌షిప్స్ లో... సహసెరా సాహిల్ కు స్వర్ణాలు



**హైదరాబాద్, అక్టోబర్ 24 (నిఘా న్యూస్):** ఎస్ఎఫ్ఏ ఛాంపియన్‌షిప్స్-24 టోర్నమెంట్ క్యారమ్స్ లో బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్‌కు చెందిన సహసెరా రెడ్డి అండర్-14 బాలికల విభాగంలో స్వర్ణం సాధించింది. గచ్చిబౌలి స్టేడియంలో గురువారం జరిగిన ఫైనల్లో సీఆర్పీఎఫ్ పబ్లిక్ స్కూల్‌కు చెందిన సాహిల్ పట్టాని అండర్-18 బాలుర ఛాంపియన్‌గా నిలిచాడు. వాలీబాల్ లో విజ్ఞాన్స్ బో ట్రీ స్కూల్ జోరు కొనసాగించింది. అండర్-12 బాలుర ఫైనల్‌లో ట్రోఫీ సాధించింది. స్విమ్మింగ్ లో జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్‌కు చెందిన శివాని కర్రా అండర్-14 బాలికల 100 మీటర్ల బటర్‌ఫ్లై స్ట్రోక్‌లో స్వర్ణం సాధించగా, అండర్-18 బాలుర 100 మీటర్ల ఫ్రీస్టైల్‌లో సేజ్ ఇంటర్నేషనల్ స్కూల్‌కు చెందిన జోర్డాన్ డొమినిక్ ఫ్రాంక్లిన్ విజయం సాధించింది. హ్యాండ్ బాల్ సెమీఫైనల్ దశకు చేరుకుంది. యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో షూటింగ్ ప్రారంభం కాగా, బాలికల కబడ్డీ పోటీలు కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో మొదలయ్యాయి. మరో ఐదు రోజుల పోటీలు మిగిలి ఉండగా విజ్ఞాన్స్ బో ట్రీ స్కూల్ తన ఆధిక్యాన్ని కొనసాగిస్తోంది.

# ఘనంగా సుభాని గందోత్సవం ఊరేగింపు

### దుష్టశక్తులు ఆవరించినవారు గంధాన్ని రాసుకుంటే పటాపంచలై పోతాయంట



**గోకవరం, అక్టోబర్ 24 (నిఘా న్యూస్):** మహబూబ్ సుభాని గందోత్సవంలో భాగంగా పాత బస్టాండ్ సమీపంలో ఉన్న బొంబాయి నవాబు ఇంటిదగ్గర నుండి ప్రధాన రహదారిపై భారీ ఊరేగింపుతో గందోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. మహబూబ్ సుభాని గంధాన్ని గ్రామోత్సవంలో తీన్మార్ డప్పులతో ఘనంగా ఊరేగిస్తూ గ్రామంలో పూర్వపు వైభవాన్ని తీసుకొచ్చారు. అది పవిత్రమైన గ్రంథాన్ని ఫకీర్ల ఊరేగింపుతో గంధాన్ని తలపై పెట్టుకుని ఊరేగిస్తూ గ్రామంలో తిరిగారు. ముస్లింలు పవిత్రంగా చూసే మహబూబ్ సుభాని గ్రంథాన్ని ఎవరికైనా దుష్టశక్తులు ఆవరిస్తే ఈ గంధాన్ని రాసుకుంటే పటాపంచలైపోతాయి. ఊరేగింపు కార్యక్రమంలో మహబూబ్ సుభాని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలలో వ్యాసరచన పోటీలు



**అడ్డగూడూరు, అక్టోబర్ 24 (నిఘా న్యూస్):** వీధి నిర్వహణలో అసులుబాసి అమరులైన పోలీసులను గుర్తు చేసుకుంటూ గురువారం అడ్డగూడూర్ మండలంలోని సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాలలో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమం అడ్డగూడూరు సబ్ ఇన్స్పెక్టర్ డి.నాగరాజు ఆధ్వర్యంలో జరిగింది. ఇట్టి వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు ఫలితాలు వెలుపడిన అనంతరం బహుమతులు ప్రధానం చేయబడుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రామ నర్సయ్య కానిస్టేబుల్ లు శ్రీనివాస్,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# కొమురం భీమ్ విగ్రహాన్ని ఆవిష్కరించిన సీతక్క



**ఏటూరు నాగారం, అక్టోబర్ 24 (నిఘా న్యూస్):** ములుగు జిల్లా ఏటూరు నాగారం మండల కేంద్రంలో గురువారం ఆదివాసీ తుడుం దెబ్బ ఆధ్వర్యములో వై జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన ఆదివాసీల ఆత్మ గౌరవ ప్రతీక కొమురం భీమ్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి డా. సీతక్క.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆదివాసీలకు ఆత్మగౌరవం, అస్తిత్వాన్ని కల్పించిన పోరాట యోధుడు కొమురం భీం అని మంత్రి సీతక్క అన్నారు. కొమురం భీం లేక పోతే మన ఉనికి ఉండేది కాదన్నారు. భీం పోరాటంతోనే హక్కులు సాధించబడ్డాయని, ఆయన పోరాట స్ఫూర్తితోనే సాగిన ఉద్యమం వల్ల తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని ఆమె అన్నారు. అంతేకాకుండా నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా గొరిల్లా పోరాటం చేసిన గొప్ప యోధుడు కొమరం భీమ్ అని,అడవిని జీవనోపాధిగా చేసుకొన్న కొమరం భీమ్ నిజాంలను ఎదురించాడని తెలిపారు. నిజాం సైనికులకు వ్యతిరేకంగా ఆయుధాలతో పోరాటం చేశాడన్నారు. పశువుల కాపర్లపై విధించిన సుంకానికి వ్యతిరేకంగా ఉద్యమించాడని, జల్ జంగల్ జమీన్(భూమి,అడవి,నీరు మాదే) అనే నినాదంతో ఉద్యమించి వీరమరణం పొందాడని కొనియాడారు. ఐటీడీఏ ను బలోపేతం చేస్తామని త్వరలోనే పాలక మండలి సమావేశం నిర్వహిస్తామని మంత్రి సీతక్క అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే లతో పాటు మాజీ ప్రజా ప్రతినిధులు, తుడుం దెబ్బ రాష్ట్ర, జిల్లా మండల నాయకులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, బ్లాక్, మండల, గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా సీతా రామచంద్రస్వామి విగ్రహ ప్రాణప్రతిష్ఠ



**రామసముద్రం, అక్టోబర్ 24 (నిఘా న్యూస్):** అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలం, పెద్దకురప్పులి గ్రామ పంచాయతీ, తప్పసానిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన దేవాలయంలో 23వ తేది బుధవారం నుండి 25వ తేది శుక్రవారం వరకు శ్రీ సీతారామచంద్రస్వామి, లక్ష్మణస్వామి, శ్రీ ఆంజనేయస్వామి వారి యొక్క విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమములు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం గణపతి పూజ, పుణ్యహావాచనం, కలశారాధన, మహా కుంభారాధన, అగ్ని ప్రతిష్ట, మూర్తి హోమం, గణపతి నవగ్రహ హోమం, గోపుర దేవతా హోమం, ధాన్యాదివాసం, మధ్యాహ్నం 12 గంటలకు మహా మంగళహారతి నిర్వహించారు. ఆలయ స్థల దాతలు విగ్రహాలు వితరణ రెడ్డి వారి బాబారెడ్డి, రెడ్డి వారి కాంతమ్మ వారి జ్ఞాపకార్థంగా వీరి కుమారులు రెడ్డి వారి భరత్ రెడ్డి,అరవింద్ రెడ్డి,ప్రదీప్ రెడ్డి, తప్పసాని పల్లె,నారేపల్లె గ్రామస్థులు భక్తులు వితరణ చేశారు.

# 11 కోట్లతో చెరువుల సుందరీకరణ

- హెచ్ఎండిఏ నిధులతో చెరువుల సుందరీ కరణ
- త్వరలో పనులు ప్రారంభం: మేయర్ తోటకూర అజయ్ యాదవ్




**బోడుప్పల్, అక్టోబర్ 24 (నిఘా న్యూస్):** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చెరువులు సుందరీకరణతో రూపు రేఖలు పూర్తిగా మారిపోయి పునర్ వైభవం సంతరించుకోబోతునున్నాయి. బోడుప్పల్ కార్పొరేషన్ మేయర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన అతి తక్కువ కాలంలోనే చెరువుల సుందరీకరణ కోసం హెచ్ఎండిఏ నిధులు మంజూరు అయ్యేలా చొరవ తీసుకుని బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని సుద్దకుంట, రా చెరువు, అల్మాస్ కుంట చెరువులను సుందరీకరించే ప్రక్రియలో భాగంగా మొదటి దశ పనుల్లో భాగంగా ట్రాక్ నిర్మాణం కోసం రూ.11 కోట్ల నిధులతో టెండర్లు పిలవడం జరిగింది. టెండర్ ప్రక్రియ పూర్తి కాగానే ట్రాక్ నిర్మాణం పూర్తి చేసిన అనంతరం రెండో దశ పనులు కూడా పూర్తి అయ్యేందుకు కృషి చేస్తానని అజయ్ యాదవ్ అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కృషి ఫలితంగా నిధులు మంజూరు అయ్యాయని ఆయన తెలిపారు.

# పారిశుద్ధ్య పనులను పరిశీలించిన కమిషనర్



**ప్రొద్దుటూరు, అక్టోబర్ 24 (నిఘా న్యూస్):** మున్సిపల్ పరిధిలోని 42,43,44 సచివాలయాల పరిధిలోని బుర్ర సాధు మఠం ప్రాంతంలో మురుగునీటి కాలువల యందు చేపట్టిన చెత్త తొలగింపు కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున గురువారం పర్యవేక్షించారు. మున్సిపల్ పరిధిలో పారిశుద్ధ్య వ్యవస్థను మెరుగుపరిచడంలో భాగంగా ప్రతిరోజు ప్రధాన కాలువల చెత్తను తొలగించే కార్యక్రమాన్ని చేపట్టినట్లు కమిషనర్ తెలిపారు. అదేవిధంగా ఒకటవ వార్డు బొల్లవరం హరిజనవాడలోని మడూరు కాలువ వెంబడి ఉన్న పిచ్చి మొక్కలను పారిశుధ్య సిబ్బంది ద్వారా తొలగించినట్లు తెలిపారు. ముఖ్యంగా వర్షాకాలం సమయంలో పట్టణంలోని ప్రధాన మురుగునీటి కాలువల లో నీరు నిలువ ఉండి రోడ్లపై రాకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

# ఆరు కేజీల గంజాయి స్వాధీనం

- నిందితుడి డిమాండ్ కు తరలింపు
- పాకాల సిఐ కె.మద్దయ్య చారి



**పాకాల, అక్టోబర్ 24 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం పాకాల పోలీస్ స్టేషన్ లో పాకాల సి.ఐ కె.మద్దయ్య చారి మీడియా సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాకాల సిఐ కె.మద్దయ్యాచారి మాట్లాడుతూ ఎస్పి సుబ్బరాయుడు, లాండ్ ఆర్డర్ అడిషనల్ ఎస్పి రవి మనోహరాచారి ఆదేశాలతో చంద్రగిరి డిఎస్పి బేతపూడి బాబు సూచనలతో ప్రస్తుతం గంజాయి రవాణా వాడకంపై ఉక్కుపాదం మోపాలని పేర్కొన్నారు. తమకు అందిన సమాచారం మేరకు పాకాల తహసిల్దార్, పోలీస్ సిబ్బంది పాకాల రైల్వే స్టేషన్ వెళ్లేటప్పటికి ఒక వ్యక్తి ఒక బ్యాగుతో అనుమానంగా బయటికి రావడం జరిగింది.మమ్మల్ని చూసి పారిపోవడానికి ప్రయత్నం చేయగా వెంటనే చుట్టుముట్టి పట్టుకున్నాము. అతన్ని విచారించగా తన పేరు సర్వన శంకర, సన్నాఫ్ శంకర అని చెప్పాడని సిఐ మద్దయ్యచారి తెలిపారు.ఇతను తమిళనాడు రాష్ట్రం, కడలూరు జిల్లా,సీఎన్ పాల్యం నందలి చొక్కా నాథపాలెం నివాసిగా చెప్పినాడు. తాను విశాఖపట్నం నుండి చెన్నైకి గంజాయి తీసుకుని పోతున్నట్లు చెప్పడం జరిగింది. ఇతను 15 వేలు, లీనా అను వ్యక్తిని వద్దనుండి తీసుకుంటున్నట్లు చెప్పారు. శంకరను అరెస్ట్ చేసి తన వద్ద నుండి ఆరు కేజీల గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని అన్నారు. ఇతని మీద ఇదివరకే తమిళనాడు రాష్ట్రం,కడలూరు జిల్లాలో రెండు గంజాయి కేసులు నమోదయి ఉన్నవని తెలిపారు.పాకాల సిఐ కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపిస్తున్నామని తెలిపారు.గంజాయి వాడకం,అమ్మడం గాని తెలిస్తే మాకు వెంటనే సమాచారం ఇస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. సమాచారం తెలియజేసిన వ్యక్తి వివరాలు బహిర్గతం చేయకుండా గోప్యంగా ఉంచుతామని అన్నారు.

# ఊహల్లో జీవితాలు చిత్ర యూనిట్ సందడి

### శ్రీవారి ఆశీర్వాదం కోసం తిరుపతిలో ప్రెస్ మీట్



**తిరుపతి, అక్టోబర్ 24 (నిఘా న్యూస్):** చిన్మయ క్రియేషన్స్ పతాకంపై జనవరిలో షూటింగ్ మొదలెట్టాలనుకుంటున్నతమ రెండవ చిత్రం ఊహల్లో జీవితాలు ను శ్రీవారి పాదాల చెంత, వెంకన్న బ్లెస్సింగ్స్ కోసం తిరుపతి ప్రెస్ క్లబ్ లో తాము ప్రెస్ మీట్ ను ఏర్పాటు చేసినట్లు ఆ చిత్ర దర్శకులు సుభాష్ బాబు వెల్లడించారు. తిరుపతి ప్రెస్ క్లబ్ లో గురువారం మీడియా ముందు ఆ చిత్ర నటీనటులు కరాటే ధనంజయ్, యూట్యూబ్ స్టార్ లు పొట్టి మామ రవీంద్ర,ప్రజ్వల్, బెంగళూరు పద్మ, రెడ్డప్ప, జూనియర్ తెలంగాణ శకుంతల, రాజమండ్రి లక్ష్మి,మ రాజు,నాయక్ బాయ్ తదితరులతో కలిసి దర్శకుడు సుభాష్ మాట్లాడుతూ ప్రధానంగా ముగ్గురు హీరోల తో ఈ కథ నడుస్తుందని తెలిపారు. తాను సినీ దర్శకులు ముత్యాల సుబ్బయ్య వద్ద కొన్ని సినిమాలకు అసిస్టెంట్ గా పని చేశానని గతాన్ని గుర్తు చేశారు. తన మొదటి చిత్రం రాజధానిలో ఒక్కడు నిర్మించానని నేడు ఈ చిత్రాన్ని యూట్యూబ్ లో కూడా ప్రేక్షకులు ఉచితంగా తిలకించవచ్చునని వెల్లడించారు. స్క్రిప్ట్ రెడీగా ఉందని త్వరలో హైదరాబాద్ రామానాయుడు స్టూడియోలో పూజా కార్యక్రమం జరుగుతుందని తెలియజేశారు. జనవరి నుండి మొదటి షెడ్యూల్ షూటింగ్ కొనసాగుతుందని పేర్కొన్నారు. ఇందులో కొత్తవారితో పాటు సీనియర్ నటులు సుమన్, ఆమని, గీతా సింగ్ తదితరులు నటించనున్నారని తెలిపారు.

# నిండు జీవితానికి రెండు చుక్కలు

### ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్



**బెల్లంకొండ, అక్టోబర్ 24 (నిఘా న్యూస్):** ఐదు సంవత్సరాల లోపు చిన్నారుల అందరికీ పోలియో చుక్కలు వేయించి, పోలియోను నిర్మూలించుటకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ అన్నారు.గురువారం ప్రపంచ పోలియో నిర్మూలన దినోత్సవం సందర్భంగా పల్నాడు జిల్లా క్రోసూరు మండలం అనంతరం ఆరోగ్య ఉప కేంద్ర కార్యాలయంలో పోలియోపై జరిగిన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ప్రభుత్వాల కృషి వల్ల ఆరోగ్యశాఖ ఉద్యోగుల కృషి వల్ల పోలియో వ్యాధి తగ్గిపోయిందన్నారు కలుషితమైన నీరు తాగటం, కాళ్లు చేతులు కడగక పోవడం, మలం మీద వాలిన ఈగలు తిరిగి ఆహార పదార్థాల మీద వాడడం, రోగి దగ్గినప్పుడు లేదా తుమ్మినప్పుడు ఇతరులకు వ్యాపించటం అపరిశుభ్ర ఆహారం తినటం వల్ల పోలియో వైరస్ సంక్రమిస్తుందని పేర్కొన్నారు. అపరిశుభ్రమైన వాతావరణంలో పెరిగిన పిల్లల్లో రోగ నిరోధక శక్తి తక్కువగా ఉండటంతో పోలియో వచ్చే ప్రమాదం అధికంగా ఉంటుందన్నారు. వ్యాధి లక్షణాలు గూర్చి ఆయన వివరించారు ఫ్లూ జ్వరం లాగా ప్రారంభమవుతుంది తీవ్రమైన జ్వరం కాళ్లు చేతులు విపరీతమైన నొప్పులు తలనొప్పి, వికారం, వాంతులు విరోచనాలు, పక్షవాతం, శ్వాస ఇబ్బంది, కాళ్లు చేతులు బలహీనంగా ఉండి కదల్చ లేని పరిస్థితి ఉంటుంది. ఈ లక్షణాలు కనిపించిన వెంటనే వైద్య నిపుణులను సంప్రదించి తగిన చికిత్స చేయించుకోవాలన్నారు. పోలియో చుక్కలు ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రతి ఆరోగ్య ఉప కేంద్రాల్లో వేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త డివి పద్మావతి ఆశా కార్యకర్తలు బ్రహ్మేశ్వరి శ్యామల గ్రామస్తులు పాల్గొన్నారు.



అశ్వారావుపేట మండల కేంద్రంలో సెంట్రల్ లైటింగ్ రోడ్డు విస్తరణలో భాగంగా రోడ్డుకు ఇరువైపులా నూతనంగా నిర్మిస్తున్న డ్రైనేజీ పనులను స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పరిశీలించారు.

-అశ్వారావుపేట, అక్టోబర్ 24 (నిఘా న్యూస్):

## మచిలీపట్నం ధర్మవరం..
### రైలును బెంగళూరు వరకు పొడిగించాలి



ప్రొద్దుటూరు, అక్టోబర్ 24 (నిఘా న్యూస్): మచిలీపట్నం టు ధర్మవరం రైలును బెంగళూరు వరకు పొడిగించాలని బిజెపి జిల్లా సెక్రెటరీ అరకటవేముల హరినారాయణ కోరారు. గురువారం ఆయన విజయవాడలోని రాష్ట్ర ఆరోగ్యశాఖా మంత్రి సత్యకుమార్ ను కలిసిన బిజేపీ జిల్లా సెక్రెటరీ హరినారాయణ ఈ విషయమై వినతిపత్రం అందజేశారు. ఈ విషయమై ఆయన మాట్లాడుతూ ట్రైన్ నెంబర్ 17215 మచిలీపట్నం నుంచి ధర్మవరం వరకు ఉన్న రైలు సర్వీస్ ను బెంగళూరు వరకు పొడిగించమని కోరారు. ఈ రైలును సత్యసాయి జిల్లా అయినటువంటి పుట్టపర్తి మీదుగా బెంగళూరు వరకు సర్వీస్ ను పొడిగించమని ఆయన లేఖలో కోరామన్నారు. దీనికి సంబంధించి సంబంధిత అధికారులతో మాట్లాడి ఈ విషయాన్ని వారి దృష్టికి తీసుకెళ్లి ఖచ్చితంగా జరిగేలా చేస్తానని మంత్రి హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు రైల్వే స్టేషన్ కన్సల్టేటివ్ కమిటీ మెంబర్ నరేష్ కుమార్ పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో విద్యావ్యవస్థ నిర్వీర్యం
### వైసిపి మదనపల్లె నియోజకవర్గ ఇంచార్జ్ నిస్సార్ అహ్మద్



రామసముద్రం, అక్టోబర్ 24 (నిఘా న్యూస్): వైసీపీ ప్రభుత్వంలో విప్లవాత్మక మార్పులతో కలకళలాడిన సర్కారు బడులు నేడు కూటమి ప్రభుత్వ పాలనలో మసక బారుతున్నాయని మదనపల్లి నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నిసార్ అహ్మద్ ఆగ్రహం చెందారు. గురువారం ఆయన కూటమి ప్రభుత్వాన్ని విమర్శిస్తూ విలేకరుల సమావేశంలో మాట్లాడారు.జగన్ పాలనలో నాడు-నేడు, ఇంగ్లీష్ మీడియం, ఐబీవైపు అడుగులు, సబ్జెక్టు టీచర్ల కాన్సెప్ట్, తరగతి గదుల్లో 6వ తరగతి నుంచి ఇంటరాక్టివ్ ఫ్లాట్ పానల్స్, 8వ తరగతి వచ్చే సరికే ట్యాబుల పంపిణీ, విద్యాకానుకను అమలు చేశారన్నారు. నాడు నేడుతో కార్పొరేట్ కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి పరచడం జరిగిందని,డిజిటల్ క్లాస్ రూమ్స్ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అయితే కూటమి పాలనలో ప్రభుత్వ పాఠశాలల నిర్వహణఅధ్వాన్నంగామారు తోందన్నారు. పలుచోట్ల తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలలకు పంపడం మానేస్తున్నారని, ఫలితంగా ప్రభుత్వపాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిందన్నారు. ఉపాధ్యాయుల సర్దుబాటు తూతూ మంత్రంగా ఉండడం తో బోధన అస్తవ్యస్తమైందన్నారు. ప్రభుత్వ పాఠశాలల నిర్వహణకు అరకొర నిధులను మాత్రమే ఈ ప్రభుత్వం మంజూరు చేస్తోందన్నారు. పిల్లలు, తల్లులను పచ్చిగా కూటమి ప్రభుత్వం మోసం చేస్తోందని, అది తల్లికి వందనం కాదని పిల్లలు, తల్లులకు పంగనామం అన్నట్లుగా వ్యవహరిస్తోందని ఆయన దుయ్యబట్టారు. ప్రజలందరినీ వంచనకు గురి చేస్తోందన్నారు. నీకు పదిహేను, నీకు పదిహేను, నీకు పదిహేనుఇంట్లోఒక్కోపిల్లాడిని చూపిస్తూ కూటమి ప్రభుత్వం రాగానే, ఇలా అందరికీ రూ.15 వేలు చొప్పున ఎందరు పిల్లలు ఉంటే అంత మందికి కలిపి ఇస్తామని ఆర్భాటంగా ప్రకటించి ఇప్పటి వరకూ ఇవ్వక పోవడం ఏంటని ఆయన ప్రశించారు. తిరోగమన నిర్ణయాలతో ప్రభుత్వ బడులను మళ్లీ మొదటికే తీసుకెళ్తున్నట్లుగా ఉంది.ప్రభుత్వ పాఠశాలల్లో కొన్ని పథకాల రద్దుతో పేద పిల్లల నాణ్యమైన విద్యకు గండికొడుతున్నారన్నారు. సీఎంగా చంద్రబాబు, విద్యాశాఖ మంత్రిగా లోకేశ్ తిరోగమన నిర్ణయాలతో ప్రభుత్వ స్కూళ్లను మళ్లీ మొదటికే తీసుకెళ్తున్నారని ఆరోపించారు. మీ ఇళ్లల్లో పిల్లలకు అత్యుత్తమ చదువులు అందించాలను కుంటారు కానీ, గవర్నమెంటు స్కూలు పిల్లల విషయంలో వివక్ష ఎందుకని ప్రశ్నించారు. గవర్నమెంటు స్కూళ్లలో ఇంగ్లిషు మీడియంను వ్యతిరేకిస్తూ కోర్టులకు వెళ్లి అడ్డుకున్న తీరును ఇప్పటికీ ప్రజలు మరిచిపోలేరని వైకాపా పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ నిస్సార్ అహ్మద్ వివరించారు.

# కొనుగోలు కేంద్రాల్లో.. అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవు

### మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్.కవ్వంపల్లి



కరీంనగర్, అక్టోబర్ 24 (నిఘా న్యూస్): ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకునే విషయంలో దళారులచే మోస పోకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకుందని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చెప్పారు. మానకొండూర్ మండలంలోని ముంజంపల్లి, మానకొండూర్, కెల్లెడు, రంగపేట, వెల్ది, పోచంపల్లి, మద్దికుంట, పచ్చునూర్, ఊటూర్, వేగురుపల్లి, లక్ష్మీపూర్ గ్రామాల్లో ఐకేపీ, సింగిల్ విండోల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లడుతూ మాట్లాడుతూ గ్రామాల్లో మిల్లర్లు, దళారులు కళ్లాల వద్దకే వెళ్లి ధాన్యాన్ని కొనుగోలు చేసి వెంటనే డబ్బులు చెల్లించకుండా రైతులను చేసేవారన్నారు. మిల్లర్లు, దళారుల మోసాలను కట్టడి చేయడానికే కాకుండా రైతులకు ధాన్యం అమ్మకల్లో ఇబ్బందులను తొలగించేందుకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నదని ఆయన వివరించారు.వరి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను ప్రభుత్వం ఇప్పటికే వేగవంతం చేసిందని ఆయన చెప్పారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల్లోనూ కొనుగోలు కేంద్రాలను తెరుస్తున్నామని ఆయన వివరించారు. ఐకేపీ, సింగిల్ విండోల ద్వారా వరి ధాన్యం కొనుగోళ్లు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. సొంతూరులో కవ్వంపల్లికి ఘన స్వాగతం స్వగ్రామం పచ్చునూరుకు విచ్చేసిన సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు గ్రామస్తులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ముఖ్యంగా మహిళలు మంగళ హారతులు, బతుకమ్మలతో స్వాగతించారు. ఈ కార్యక్రమాల్లో మానకొండూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ ఆర్ తిరుమల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎం.తిరుపతిరెడ్డి, పంజాల శ్రీనివాస్, వాల అంజుత్ రావు, గోపు శ్రీనివాస్ రెడ్డి,రేమిడి శ్రీనివాస్ రెడ్డి,సుధగోని తిరుపతి,కనకం అశోక్, మహేందర్, ప్రభాకర్, మానకొండూర్ సింగిల్ విండో డైరెక్టర్లు ,తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపల్లి పంచాయతీలో అక్రమ వెంచర్లు



ప్రొద్దుటూరు, అక్టోబర్ 24 (నిఘా న్యూస్): ఇష్టానుసారంగా, ఎటువంటి నిబంధనలు పాటించకుండా కొత్తపల్లి పంచాయతీలో వెంచర్లు వేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని టిడిపి బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సుంకర వేణుగోపాల్ కోరారు. గురువారం ఆయన ఈ విషయమై ఎంపిడీవో కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొత్తపల్లి పంచాయతీలో రియల్ ఎస్టేట్ వెంచర్ దారులు కాలువలను పూడ్చి వెంచర్లు వేస్తున్నారని, నీలాపురం రోడ్లో ఒక ప్రైవేట్ వెంచర్ ఎటువంటి అనుమతి లేవని, ఖాదర్ బాద్ గ్రామ వెనకాల పోవు కాలువను పూడ్చి చిన్న పైప్ లైన్ వేసి రోడ్డు వేశారని, అదేవిధంగా శ్రీనిధి పాల కేంద్రం వారు కూడా అదే కాలువలలో వేస్ట్ వాటర్ వేయడం జరుగుతున్నదని, దీనివలన ఖాదరాబాద్ ప్రజలు వర్షం వస్తే ఈ కాలువ వేస్ట్ వాటర్ వర్షంనీరు కలిసి ఖాదరాబాద్ గ్రామంలోకి డ్రైనేజ్ వాటర్ రావడం జరుగుతున్నదని వివరించారు. అదేవిధంగా కొత్తపల్లె పంచాయతీ ఆఫీస్ వెనకాల ఒక కాల్వ పూడ్చి వేశారని, అదేవిధంగా ఆటోనగర్ దగ్గర, చైతన్య స్కూల్ దగ్గర ఒక కాలువను పూడ్చి సిసి రోడ్డు వేయడం జరిగిందని, అదేవిధంగా మండి మర్చంట్ దగ్గర ఒక కాలువను పూడ్చి వేయడం జరిగిందని, ఇలా కొత్తపల్లె పంచాయతీలో చాలా పంట కాలువలను పూడ్చి వేయడం జరిగిందని తెలిపారు. జనాభా పెరిగి మురికి నీరు పోక వర్షం వస్తే ఇండ్లలోకి ప్రవహిస్తున్నాయని, ఈ రియల్ ఎస్టేట్ వెంచర్స్ వారి ద్వారా చాలా మంది ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. కావున అధికారులు వీటిని పరిష్కరించాలని కోరారు. అదేవిధంగా ఎన్జీవో కాలనీలో ఏడున్నర సెంటర్లో ఐదు అంతస్తులు అపార్ట్మెంట్స్ వేస్తున్నారని, వీటికి ఎటువంటి షెడ్ బ్యాగ్స్ వదలడం లేదనీ, వీటి వలన రాబోయే రోజుల్లో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. కనుక వీటి మీద చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా ఎకరా. 2 రెండు ఎకరాలలో భూమి కొని రియల్ ఎస్టేట్ చేస్తున్నారు వీరు పంచాయతీకి వదలవలసిన పది పర్సెంట్ స్థలం కూడా వదలకుండా అక్రమ వెంచర్స్ వేస్తున్నారని, వీరికి పంచాయతీ అధికారులు సహకారాలు కూడా అందిస్తున్నారని, వీరి మీద చర్యలు తీసుకొని పంచాయతీకి రావలసిన ఆదాయాన్ని కాపాడాలని కోరారు. పంచాయతీకి ఉపయోగపడే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి బీసీ నాయకుడు మహేష్ కుమార్, ఎస్సీ నాయకుడు బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

# కుక్కలాగా అరిస్తే చెప్పు దెబ్బలు తప్పవు

- మంత్రి కోమటిరెడ్డి పై తప్పుడు వ్యాఖ్యలను సహించేది లేదు
- మాజీ ఎమ్మెల్యే గాదరిని హెచ్చరించిన భువనగిరి మున్సిపల్ మాజీ చైర్మన్



భువనగిరి, నవంబర్ 24 (నిఘా న్యూస్): తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగంగా తన మంత్రి పదవిని త్యాగం చేసి అనాడు తెలంగాణ ఉద్యమాన్ని ఉధృతం చేసి రాష్ట్ర సాధన కోసం కృషి చేసి నేడు ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని నిరంతరం కష్టపడుతున్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిపై ఇసుక మాఫియా మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ ఇష్టమొచ్చినట్లు ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని కాంగ్రెస్ పార్టీ నాయకులు భువనగిరి బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్ హెచ్చరించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిపై మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ వ్యాఖ్యలను ఆయన ఖండించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిపై చేసిన ఆరోపణలను వెనక్కి తీసుకోవాలని, లేకపోతే నల్లగొండ ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధి తోపాటు పేద ప్రజల ఆపదలో ఉన్నప్పుడు మహెూన్నత మనసుతో ఆర్థికంగా ఆదుకుంటున్నా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిపై అభ్యంతరాస్పద వ్యాఖ్యలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో గాదరి కిషోర్ కుమార్ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు చేసిన ఇసుక మాఫియా గురించి ప్రజలకు తెలియదా, నీ అసలు రంగు బయటపెట్టితే నల్లగొండ జిల్లాలో ప్రజలు తిరగనివ్వరని హెచ్చరించారు. ఎస్ సి రిజర్వ్డ్ స్థానం లో రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచినా నువ్వు దళిత సోదరులను కంటికి రెప్పలా కాపాడుతూ వాళ్ళన్ని కళ్ళల్లో పెట్టుకోని చూసుకోవాలసింది పోయి, నీ అవినీతిని అక్రమార్జను ప్రశ్నించిన అభ్యాగ్యులను, నీతొత్తు లతో దాడి చేయించి దళిత ద్రోహిగా చరిత్రలో నిలిచిపోయిన విషయాన్ని నువ్వు మార్చిపోయినా మేము మర్చిపోలేదని గుర్తు చేశారు.కాంగ్రెస్ పార్టీ పైన, కాంగ్రెస్ పార్టీ నాయకులపైన అసత్యపు వ్యాఖ్యలు చేస్తే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మిమ్ములన్నీ ఊర్లల్లో అడుగుపెట్ట నీయరని, సామాన్య జనం తిరుగుబాటు చేయడం ఖాయం అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధి తోపాటు రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గురించి మాట్లాడే అర్హత గాదరి కిషోర్ కుమార్ కి లేదని మరోసారి కుక్కలాగా అరిస్తే ఈసారి కుక్కకు చెప్పు దెబ్బ అనే పద్దతిలో బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉంటుందని హెచ్చరించారు.

# ఆధార్ క్యాంపును సద్వినియోగించు కోవాలి

### బీసీ సెల్ అధ్యక్షులు గుంజ గంగారావు



బెల్లంకొండ, అక్టోబర్ 24 (నిఘా న్యూస్): పల్నాడు జిల్లా బెల్లంకొండ మండలంలోని చంద్రాజు పాలెం గ్రామంలో నిర్వహిస్తున్న ఉచిత ఆధార్ సెంటర్ కేంద్రంను ప్రతి ఒక్కరూ సద్వినియోగపరుచుకోవాలని మండల బీసీ సెల్ అధ్యక్షుడు గుంజ గంగారావు గురువారం అన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెల్లంకొండ మండలంలో విడతల వారీగా గ్రామ సచివాలయం కేంద్రంలో నిర్వహిస్తున్న ఉచిత ఆధార్ కేంద్రాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగపరుచుకోవాలని సూచించారు. ప్రజల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకొని అందిస్తున్న ఈ సేవను ఎలాంటి రుసుము లేకుండా సేవలు అందించడం జరుగుతుందన్నారు. మండలంలో అన్ని గ్రామాలలో ఒకరోజు సచివాలయాలలో ఆధార్ క్యాంపును నిర్వహిస్తారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీసీ సెల్ అధ్యక్షులు గుంజ గంగారావు, ఓర్చు లక్ష్మయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఓర్చు రాంబాబు, నరసింహారావు, తమ్మిశెట్టి వెంకట రాజు, వెంకటగిరి, కొండ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చేప పిల్లలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే జారె



అశ్వారావుపేట, అక్టోబర్ 24 (నిఘా న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో అశ్వారావుపేట మండలం స్థానిక యం.పి.డి.ఓ కార్యాలయంలో ప్రభుత్వం అందిస్తున్న ఉచిత చేపపిల్లల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రారంభించారు. అశ్వారావుపేట మండలంలో గల గ్రామ పంచాయతీ మత్స్య సహకార సంఘాల పరిధిలో ఉండే 49 చెరువులకు గాను మొత్తం మూడు లక్షల బొచ్చె రోహు బంగారు తీగ రకాల చేప పిల్లలు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి యం.డి ఇంతియాజ్ అహ్మద్ ఖాన్, జిల్లా మత్స్య సహకార సంఘాల అధ్యక్షులు జోగా బుచ్చయ్య , మత్స్యశాఖ మండల ఇంచార్జ్ మిడియం మంగరాజు, సిబ్బంది కోటేశ్వరరావు, భార్గవ్, సూర్య ప్రకాష్, యం.పి.డి.ఓ, తహశీల్దార్, మత్స సంఘాల అధ్యక్షులు, సంఘ సభ్యులు పంచాయతీ కార్యదర్శులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి ప్రాజెక్టులపై ఉత్తమ్ తో చర్చలు
### వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్



వేములవాడ, అక్టోబర్ 24 (నిఘా న్యూస్): వేములవాడ నియోజకవర్గ పరిధిలోని సాగు నీటి ప్రాజెక్టులపై మంత్రి ఉత్తంకుమార్ రెడ్డితో సచివాలయంలోని వారి చాంబర్ లో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ భేటి వేములవాడ నియోజకవర్గ పరిధిలోని పలు సాగు నీటి ప్రాజెక్టుల పనుల పురోగతిపై ఈ సమావేశంలో చర్చించారు. రుద్రంగి నాగారం చెరువు కాల్వపై రైతుల సౌకర్యార్థం బ్రిడ్జిల నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని, కోనరావుపేట మండలంలోని లచ్చంపేట చెరువును రిజర్వాయర్ గా మార్చే ప్రక్రియను చేపట్టాలని అధికారులకు సూచించారు. మల్కపేట రిజర్వాయర్ నుంచి ఎగువ మానేరు ప్యాకేజ్ 9 పనుల్లో వేగవంతం చేయాలని,మల్కపేట రిజర్వాయర్ లో రైతులకు సరిపడా నీటిని నింపాలని పేర్కొన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రాజెక్ట్ సందర్శనలో భాగంగా వేములవాడ నియోజకవర్గం లోని పలు ప్రాజెక్టులను సందర్శిస్తానని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తెలిపారు.

## కార్యకర్తల కోసం ఏ త్యాగానికైనా సిద్ధం
### దాసరిపల్లి జయచంద్రారెడ్డి



బి.కొతకోట, అక్టోబర్ 24 (నిఘా న్యూస్): తంబళ్లపల్లె నియోజకవర్గం లోని ప్రతి కార్యకర్త కోసం అహర్నిశలు ఏ త్యాగానికైనా నేను సిద్ధంగా ఉన్నానని తంబళ్లపల్లె టిడిపి ఇన్చార్జ్ దాసరిపల్లి జయ చంద్రారెడ్డి భరోసా ఇచ్చారు. గురువారం ఆయన సమన్వయకర్త సీడ్ మల్లికార్జున నాయుడుతో కలిసి బి. కొత్తకోట మండలం బండ వారి పల్లి పంచాయతీ పెద్దపల్లి లోని టిడిపి కార్యకర్త నాగరాజు ను పరామర్శించారు. నాగరాజుకు ఈ మధ్యకాలంలో బైక్ యాక్సిడెంట్ లో తన కుడికాలు కోల్పోవడం బాధాకరం. ఈ విషయమై జయ చంద్రారెడ్డి నాగరాజును ఆయన స్వగృహంలో పరామర్శించి యాక్సిడెంట్ జరగడం విచారకరమని ఆరోగ్యం కాపాడుకోవాలని మీ కుటుంబానికి సదా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. నాగరాజుకు వికలాంగ పెన్షన్ మంజూరుతో పాటు వికలాంగుల జాబితాలో ప్రభుత్వ ఉద్యోగం రావడానికి శాయశక్తుల కృషి చేస్తానని మీ కుటుంబానికి ఏ సమస్య వచ్చినా నా దృష్టికి తేవాలని మీ కుటుంబ సభ్యునిగా ఆదుకోవడానికి మీకు అండగా నాతోపాటు తెలుగుదేశం పార్టీ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ తంబళ్లపల్లి నియోజకవర్గంలోని ప్రతి తెలుగుదేశం కార్యకర్త నా ఇంటి సభ్యులతో సమానమని వారికి అండగా నిలవడానికి తనవంతు పూర్తి సహకారం అందిస్తానని వారి శ్రేయస్సు కోసం అహర్నిశలు అందుబాటులో ఉంటానని ధీమాగా చెప్పారు. తంబళ్లపల్లె నియోజకవర్గంలో వైకాపా నాయకులు మా కార్యకర్తలపై జులుం ప్రదర్శిస్తే సహించేది లేదని, చంద్రబాబు నాయుడు స్ఫూర్తితో మా సహనాన్ని అలుసుగా తీసుకుంటే మా సత్తా చూపిస్తామన్నారు. భవిష్యత్తులో పెద్దిరెడ్డి కుటుంబం చేసిన దౌర్జన్యాలు, అరాచకాలు, అక్రమ కేసులు, భూ అక్రమాలు, ఇసుక, మైనింగ్, మద్యం మాఫియాపై చట్టబద్ధంగా శిక్ష ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు. పెద్దిరెడ్డి కుటుంబం చేసిన అరాచకాలను ప్రజలకు అవగాహన కల్పించి భవిష్యత్తులో పెద్దిరెడ్డి కుటుంబాన్ని దోషిగా నిలబెట్టి తంబళ్లపల్లె నియోజకవర్గం నుండి ప్రజలే తరిమికొట్టే రోజులు దగ్గర్లో ఉన్నాయని జోష్యం చెప్పారు.

# పర్యాటక ప్రాంతంగా తేలినీలాపురం

- మదన గోపాలసాగరం ఎత్తిపోతల పనులు పునః ప్రారంభం
- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



శ్రీకాకుళం, అక్టోబర్ 24 (నిఘా న్యూస్): తేలినీలాపురానికి పూర్వ వైభవం తీసుకువచ్చి పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. టెక్కలి మండలం మదనగోపాలసాగరం ఎత్తిపోతల పథకంలో చోరీకి గురైన నాలుగు ట్రాన్స్ ఫార్మర్లు లను పునరుద్ధరించి లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని గురువారం ఆయన పున:ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు పథకాలకు సంబంధించి 11 ట్రాన్స్ ఫార్మర్లు విలువైన విడి భాగాలు చోరీకి గురవ్వగా, మరమ్మతులకు రూ.78.85 లక్షలు ప్రభుత్వం మంజూరు చేసినట్లు చెప్పారు. అందులో మదనగోపాలసాగరం ఎత్తిపోతల పథకానికి సంబంధించి ఎ.బి.ల 4 ట్రాన్స్ ఫార్మర్లు పునరుద్ధరణకు రూ.31.02 లక్షలు ఖర్చు చేసి ఈ పథకాన్ని పున:ప్రారంభించినట్లు వివరించారు. గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేయడం వలన రైతులు పలు ఇబ్బందులు పడినట్లు తెలిపారు. ప్రజాప్రతినిధులు ఎప్పుడు సంతృప్తిగా ఉంటారంటే పది మందికి ఉపయోగపడే పని ఎప్పుడు చేస్తారో అప్పుడే నాయకుడు సంతృప్తితో ఉంటారన్నారు. గత 40 ఏళ్ల నుండి మౌలిక సదుపాయాలు సమకూర్చినట్లు పేర్కొన్నారు. గతంలో ఈ ప్రాంతంలో ఉన్న రైతులు, కూలీలు ఉపాధి లేక ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లే వారని, వ్యవసాయానికి నీరు ఉండేది కాదని, 2014-19లో తాను మంత్రిగా ఉన్న సమయంలో లిఫ్ట్ ఇరిగేషన్ పథకం పనిచేసిందన్నారు. అధికారం మారిన తర్వాత అధికారులను అడిగితే వివిధ రకాల సాకులు చెప్పేవారని పేర్కొన్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే వంశధార ఎడమ ప్రధాన కాలువ ద్వారా పలాసకు నీరు అందించినట్లు చెప్పారు. రాష్ట్రంలో ఆర్థిక సమస్యలు ఉన్నప్పటికీ ఫైలు తానే స్వయంగా తీసుకువెళ్లి రూ.78.58 లక్షలు మంజూరు చేయించుకున్నట్లు వెల్లడించారు. ఇందులో మదనగోపాలసాగరానికే రూ.31.02 లక్షలు కేటాయించినట్లు పేర్కొన్నారు. శివారు ప్రాంతాలకు అందకపోతే రైతుల తన వద్దకు వచ్చి తెలియజేస్తే పలుమార్లు కలెక్టర్, ఇరిగేషన్ అధికారులతో మాట్లాడినట్లు తెలిపారు. వంశధారలోకి వరద రావడంతో 2 వేల క్యూసెక్కుల నీరు చేరి రైతులకు ఇబ్బంది లేకుండా ఉందన్నారు. ప్రస్తుతం కూడా వర్షాలు పడతాయని నీరు వస్తుందని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. మదనగోపాలసాగరం 5 పంచాయతీలకు నీరు ఇచ్చినట్లు చెప్పారు. శివారు ప్రాంతాలకు నీరు అందడం లేదని, 3.50 కోట్ల రూపాయలతో ఎస్టిమేషన్లు వేయించి ప్రభుత్వం వద్ద మంజూరు చేయించుకొని నిదులు తీసుకువచ్చి పనులు చేయించి వచ్చే సిజన్ నాటికి అన్ని ప్రాంతాలకు నీరందిస్తానన్నారు. అనంతరం టెక్కలిలో తాత్కాలిక గోశాలను ఆయన ప్రారంభించారు. టెక్కలిలో ప్రభుత్వ కార్యాలయాలు ప్రైవేట్ భవనాల్లో ఉన్నాయో వాటిని పది రోజుల్లో గుర్తించాలని ఆర్డీఓను ఆదేశించినట్లు చెప్పారు. ఆసుపత్రిలో ఏ భవనం అయితే బాగుందో అందులోకి మార్చేందుకు చర్యలు తీసుకోమని ఆర్డీఓకు ఆదేశించినట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టెక్కలి ఆర్డీవో కృష్ణమూర్తి, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరి వర ప్రసాద్, మదన గోపాలసాగరం ఈఈ కెవివి సుబ్రహ్మణ్యం, డిఈ ఎన్. కామరాజు, ఎఈఈ మదుసూదనరావు, ఇతర అధికారులు, పి. అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## మెట్ట ప్రాంతాలకు వచ్చే ఖరీఫ్ నుండి సాగు నీరు

### మదనగోపాల సాగరం లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా అందజేత

**శ్రీకాకుళం, అక్టోబరు 24 (నిఘా న్యూస్):** టెక్కలి నియోజక వర్గం టెక్కలి సమీపంలో గల మదనగోపాల సాగరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా జగన్నాధపురం,చిన్న కేదారి వంటి మెట్ట ప్రాంతాలకు వచ్చే ఖరీఫ్ నుండి సాగు నీరు అందిస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి కింజరాపు అచ్చన్నాయుడు తెలిపారు. గురువారం టెక్కలి జిల్లా ఆసుపత్రి సమీపంలో గోశాలను ప్రారంభించారు. రావివలస జంక్షన్ నుంచి ఎండల మల్లిఖార్జున స్వామి దేవాలయం వరకూ గల రహదారిని అరవై మూడు లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మంత్రి అచ్చన్నాయుడు మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వంలో లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేస్తే చివరి భూములకు నీరందించుటలో అయిదేళ్లు వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని అన్నారు. ఎన్నికల్లో పర్యటించినప్పుడు జగన్నాధపురం, చిన్న కేదారీ గ్రామాల్లో రైతులు సాగు నీరు అందడం లేదని చెప్పారని,చివరి భూములకు నీరు అందించుటకు 3.5 కోట్లతో ఎస్టిమేషన్ తయారు చేయించామని, డిసెంబరులో నిధులు విడుదల చేసి వచ్చే ఖరీఫ్ సీజన్ నాటికి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా చివరి భూములకు నీరు అందించుటకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## పేదింటి బిడ్డలకు తులం బంగారం

# బాకీపడ్డ కాంగ్రెస్

### కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే సబితా రెడ్డి



**పహాడీషరీఫ్, అక్టోబర్ 24(నిఘా న్యూస్):** కళ్యాణ లక్ష్మి పథకంతో బాల్యవివాహాలు తగ్గుముఖం పట్టాయని మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. తుక్కుగూడ మున్సిపల్ కార్యాలయంలో చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మహేశ్వరం మండల ఎమ్మార్వో సైదులుతో కలిసి అధికారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మేనమామ లాగా పేదింటి ఆడబిడ్డలకు వివాహ సందర్భంగా ఆర్థిక సాయం అందజేశారు అన్నారు. దీంతో బాల్య వివాహాలు తగ్గుముఖం పడుతున్నాయన్నారు. కళ్యాణ లక్ష్మి ఇచ్చిన మహిళలందరికీ సీఎం రేవంత్ రెడ్డి తులం బంగారం బాకీ ఉన్నారన్నారు. దీపావళి పండుగ ముందుగా చెక్కులు అందజేయడంతో మహిళలు సంతోషంగా ఉన్నారన్నారు. అనంతరం తుక్కుగూడ మున్సిపల్ చైర్మెన్ హేమలత గౌడ్ మాట్లాడుతూ ఆడబిడ్డల వివాహాలకు కానుకలు ఇవ్వడం వలన వారిపై భారం తగ్గుతుందని అని అన్నారు. తెలంగాణ ప్రభుత్వాన్ని ఈ కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం ఇలాగే కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ భవాని వెంకట్ రెడ్డి, మాజీ చైర్మన్ మధుమోహన్, ఫ్లోర్ లీడర్ శివ కుమార్, కౌన్సిలర్స్ బోధ యాదగిరి రెడ్డి,రాజమోని రాజు ముదిరాజ్, జపాల భావన సుధాకర్, బూడిద తేజస్విని శ్రీకాంత్ గౌడ్ ,బాకి విలాస్, సప్పిడి లావణ్య రాజు ముదిరాజ్, రెడ్డిగల్ల సుమన్, బాదావత్ రవి నాయక్, కమిషనర్ వెంకట్రామ్, మేనేజర్ పర్వతాలు, సోషల్ మీడియా ఇన్చార్జి శాపురం ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## చటాన్ పల్లి బ్రిడ్జి పనులను పూర్తి చేయాలి

- ఎన్ హెచ్ 44కు అదనపు ఫ్లై ఓవర్ ను మంజూరు చేయాలని
- రైల్వే రైల్వే జీఎంను అదేశించిన కిషన్ రెడ్డి



**షాద్‌నగర్, అక్టోబర్ 24(నిఘా న్యూస్):** చటాన్ పల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు ఆగిపోవడంతో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, బ్రిడ్జి పనులను త్వరగా పూర్తి చేయాలనీ అదేవిదంగా ఎన్ హెచ్ 44కు వెళ్ళడానికి రైల్వే గేట్ దగ్గర అదనంగా మరొక ఫ్లై ఓవర్ ను మంజూరు చేయాలనీ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి విన్నవించారు. సికింద్రాబాద్ రైల్వే నిలయంలో జరిగిన సమావేశంలో శ్రీ వర్ధన్ రెడ్డి లేఖను అందజేశారు. కిషన్ రెడ్డి వెంటనే స్పందించి రైల్వే జిఎంను అదేశించారనీ వీడియోకు తెలిపారు. ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. చటాన్ పల్లి బ్రిడ్జి పనులను ఆపడంతో ప్రజలు ఎన్నో రోజులుగా నానా అవస్థలు పడుతున్నారని అన్నారు. త్వరగా బ్రిడ్జి పనులను పూర్తి చేయాలనీ అదేవిదంగా ఎన్ హెచ్ 44 కు వెళ్ళడానికి అదనంగా ఫ్లై ఓవర్ ను ప్రారంభించాలని అన్నారు. ఈ అంశాన్ని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తే వారు వెంటనే స్పందించి రైల్వే జిఎంను అదేశించారని పేర్కొన్నారు. ఈ సందర్బంగా బ్రిడ్జి పనులకు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన అనుమతులను ఇస్తే వెంటనే నూతన ఫ్లై ఓవర్ పనులను ప్రారంభిస్తామని రైల్వే అధికారి అన్నారని శ్రీవర్ధన్ రెడ్డి తెలిపారు.

## ఒకటి నుండి ఏడు వరకు... ఒకే ఒక్క ఉపాధ్యాయుడు

### కొల్లూరు మండల పరిషత్ పాఠశాలలో తల్లిదండ్రుల ఆందోళన




**నారాయణపేట, అక్టోబర్ 24 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా ఊట్కూరు మండల కేంద్రంలోని కొల్లూరు మండల పరిషత్ ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలో 80విద్యార్థులు చదువుతున్నారు. 7వ తరగతి వరకు ఉన్నది. ఈ పాఠశాలలో ఓకే ఒక్క ఉపాధ్యాయుడు విధులు నిర్వహిస్తున్నారు. ఈ పాఠశాలలో ఒకే ఉపాధ్యాయులు సాధ్యమా అని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నించారు. పాఠశాలలు ఇలా ఉంటే ప్రైవేటు పాఠశాల దిక్కు మొగ్గు చూపుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు. త్వరలో ఈ పాఠశాలకు ఉపాధ్యాయులను వచ్చేటట్లు చూడాలని విద్యార్థుల తల్లిదండ్రులు విజ్ఞప్తి చేశారు.






## సీనియర్ సివిల్ జడ్జి పోస్టును భర్తీ చేయండి

- టెక్కలి కోర్టు భవన నిర్మాణానికి విజ్ఞప్తి
- హై కోర్టు న్యాయమూర్తికి బార్ అసోసియేషన్ వినతి



**శ్రీకాకుళం, అక్టోబరు 24 (నిఘా న్యూస్):** ప్రస్తుతం టెక్కలిలో కోర్టు కార్యక్రమాలు నిర్వహిస్తున్న పాత హాస్పెటల్ భవనంలో వర్షాలు పడినప్పుడు పూర్తిగా నీరుతో నిండుతుందని, భవనంపై నుండి పెచ్చులు ఊడి పడుతున్నాయని,దీంతో న్యాయ వాదులు,కోర్టు సిబ్బంది ప్రాణాలకు నష్టం వాటిలే పరిస్థితి ఏర్పడుతుందని,అందువలన నూతన కోర్టు భవన సముదాయము నిర్మించాలని మంగళవారం టెక్కలి బార్ అసోసియేషన్ అధ్యక్షులు డి.వి.వివేకానంద, కార్యదర్శి ఎస్.దివాకర్ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి,శ్రీకాకుళం జిల్లా పరిపాలనా న్యాయమూర్తి సత్తి సుబ్బారెడ్డిని కలిసి మెమొరాండం అందించారు.

చాల కాలంగా ఖాళీగా ఉన్న టెక్కలి సీనియర్ సివిల్ జడ్జి పోస్టును భర్తీ చేయాలని న్యాయమూర్తిని కోరారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి సత్తి సుబ్బారెడ్డి, టెక్కలి బార్ అసోసియేషన్ ప్రతినిధులకు సీనియర్ సివిల్ జడ్జి నియామకానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.కొత్త కోర్టు భవనాల సముదాయం నిర్మాణానికి అవసరమైన పూర్తి సహకారం అందిస్తామని ఆయన హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## మణియాండ్ల గుట్టపై మైనింగ్‌కు అనుమతులివ్వద్దు

### డిసిపికి రెడ్లరేపాక గ్రామస్తుల వినతిపత్రం



**వలిగొండ, అక్టోబర్ 24 (నిఘా న్యూస్):** వలిగొండ మండల మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామంలో గల మణియాండ్ల గుట్టపై క్వారీకి అనుమతి ఇవ్వొద్దంటూ గురువారం గ్రామానికి చెందిన పలువురు భువనగిరి డిసిపి రాజేష్ చంద్రకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుట్టపై క్వారీకి అనుమతి ఇవ్వడం వలన పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని, గొర్రెల పెంపకం దారులు తీవ్రంగా ఇబ్బందుపడతారని, అరుదైన వృక్ష, జంతు జాతులు అంతరించిపోయే ప్రమాదం ఉందని, ప్రభుత్వాధికారులు వెంటనే స్పందించి మైనింగ్ కు అనుమతి ఇవ్వకూడదని వారి సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో జువ్వగాని శ్రీహరి, జువ్వగాని సుమన్, నల్లమాస దయాకర్, జువ్వగాని శ్రీకాంత్, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.






Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com